R.No.M3152. Estd. 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT
A TELUGU NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపుటం 16
సంచిక 7
శుక్రవారం - 9–2–45 - నెల్లూరు.
వెల
0—1—8.

మన నాయకుల పిలుపు : కాంగ్రెస్ జయభేరి.

నిర్మాణ కార్యక్రమానికి లక్ష నిధి - ఆగస్ట్ నిర్ణయ పునరుద్ఘాటన. కిసాన్, యువకాంగ్రెస్ బృందాలకు ఆహ్వానం-

ఆంధ్రకాంగ్రెస్ అసెంబ్లీ నిర్ణయాలు.

(మా ప్రత్యేక ప్రతినిధి)

ఆంధ్రకాంగ్రెస్ అసెంబ్లీ ఫిబ్రవరి 4. వ తేదులలో ఏలూరులో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమై మహాత్మునిలో విశ్వాసాన్ని ప్రకటిస్తూ, ఆగస్టు నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ తీర్మానించింది.

"కాంగ్రెసువాదులు గాంధీజీ ఏకైకనాయకత్వము క్రింద, జాతీయపతాక ఛాయలన, కాంగ్రెస్ ఏసెంబ్లీ అను ఏకైక జాతీయసంస్థ క్రమశిక్షణకు కట్టుబడి, గాంధీజీసూచించిన 15 పాయింట్ల నిర్మాణకార్యక్రమమును, సాధారణ కాంగ్రెసుకార్యక్రమమును నేటి నుండి నిర్వహించాలె." కాంగ్రెస్ఏసెంబ్లీలు, వివిధ రాజకీయపార్టీల చదరంగపు ఎత్తులకు, వాదోపవాదములకు నిలయంగారాదు. జాతీయ జీవనజ్యోతిని ఆంధ్రభూమిని పునరుజ్జీవింపజేసి, నూత్న జాతీయ వికాసమును ఆంధ్రావనియందంతటా ప్రసరింపజేయులంటే, కాంగ్రెస్ వారులందరు చిత్తశుద్ధితో, సత్యాహింస మార్గమున కాంగ్రెస్ అసెంబ్లీల యాజమాన్యమున స్వాతంత్ర్య సైనికులవలె వ్యవహరించుకోవాలె."

ఇట్టి కార్యదీక్ష సుదృఢసంకల్పాలై వివిధ జిల్లాలనుండి, నాల్గవ తేదీ ఏలూరులోజరిగిన ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెస్అసెంబ్లీ మహాసభకువచ్చిన 500 మంది కాంగ్రెస్వాదులు, రైతు, విద్యార్థి, యువ, బాల, మహిళాకాంగ్రెస్ వర్కర్లు ముక్తకంఠంతో ప్రకటించి, కాంగ్రెస్ అసెంబ్లీ విజయ నగారా మ్రోతలకు దిక్కులు పిక్కటిల్లినాయి. దీనికి ప్రజాపీకం ఆహింసావేశులై బలకొట్టారన్నట్లు ఏలూరు పరిసర గ్రామసీమలనుండి ఐదారు వేలమంది రైతాంగం బహిరంగ సమావేశములో పాల్గొని, కాంగ్రెస్ నాయకత్వముపట్ల భక్తివిశ్వాసాలను, కాంగ్రెస్ఆశయంలపట్ల తమ గాఢైక్యతను తమ రాష్ట్రకాంగ్రెసునాయకులపట్ల ప్రేమ, వాత్సల్యములను ప్రకటించారు.

దాదాపు మూడుసంవత్సరాల అనంతరం, మొట్టమొదటిసారిగా, ఆంధ్రరాష్ట్రంలోని కాంగ్రెస్వాదులందరు సమావేశమై కర్తవ్యం నిర్ణయించుకొనుటకిదే ప్రప్రథమం. ఆనాడు ఏలూరు పట్టణమంతా జాతీయపతాక రెపరెపలతో, జాతీయోత్సాహ తరంగములతో ఘుమఘుమయను కాంగ్రెస్ ఉన్నత సాంప్రదాయములతో నిండి, నూత్న జాతీయస్వాతంత్ర్య జ్యోతిని వెల్గింపజేసినది.

కాంగ్రెస్ అసెంబ్లీభావి కార్యక్రమం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధానలక్ష్యములు రెండు కాంగ్రెసువారు కారాగారములలో నున్నప్పటినుండి కాంగ్రెసు సంస్థకు సర్వవిధముల అండగాయుండి, కాంగ్రెస్ గౌరవమును కాపాడుచున్న ఏకైక సంస్థం, కాంగ్రెసుసంస్థను విచ్ఛిన్నపరచు శక్తులను సహకారంతో నెదుర్కొనుట, దేశములో తిరుగ కాంగ్రెస్ ప్రతిష్ఠాపనస్థైర్యం స్థిరపరచుట.

(2) కాంగ్రెస్ సంస్థకు ఏకైక నాయకుడుగు మహాత్మాగాంధి సూచించిన సర్వతోముఖ నిర్మాణ కార్యక్రమమును తీవ్రముగ కొనసాగించుట.

కాంగ్రెస్వారు జైళ్లలో నున్నపుడు రైతు కాంగ్రెస్ సంఘం, యువజన కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెసు మున్నగు సంస్థలు ఏవిధమున కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడ కృషిని గావించెనో ఆదేవిధముగ సర్వతోముఖముగా తమ సహకారమును పూర్తిగా కాంగ్రెస్ అసెంబ్లీల కొసంగి అన్నివిధములతోడ్పడ మనవిచేయుచున్నాను.

—క. చంద్రమౌళిగారి సందేశం.

కల్లూరు సుబ్బారావుగారి ప్రకటన

ఏలూరు సభ జయప్రదంగా జరిగింది. ఆహ్వాన సంఘపు ఏర్పాట్లు అతి వైభవంగాచేశారు. ఆంధ్రదేశంలో మళ్లీ జాతీయ జీవనజ్యోతిని ప్రజ్వలింపచేసే ఏర్పాట్లు చక్కగా జరిగాయి. ఏర్పడ్డ అసెంబ్లీ కార్యనిర్వాహక వర్గంవారు శ్రద్ధతో చురుకుగా పనిచేయగల ఉత్సాహవంతులగు యువకులుకూడాను. వారు తమ ధర్మాన్ని చక్కగా నిర్వర్తించి మరల ఆంధ్రదేశపు స్థానాన్ని కాంగ్రెస్ కార్యనిర్వహణమునందే గాక నిర్మాణకార్యక్రమ నిర్వహణమందు గూడ స్థిరీకరింతురని నమ్ముచున్నాను.

తీర్మానాలు

శ్రీమతి మాతా కస్తూరిబా, దేశాయి, బేగంఆజాద్, ఆర్ యస్. పండిట్, దంతు నారాయణరాజు గార్ల మరణములకు సంతాపించి, వారి కుటుంబములకు సానుభూతి వెల్లడించినతర్వాత క్రింది తీర్మానములు సభలో ఏకగ్రీవంగా ఆమోదంపొందినవి.

వీరపూజ : అజ్ఞాతయోధ సంస్మరణ.

42 లో ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య వీరులను సభవారు కీర్తిస్తున్నారు. అజ్ఞాతయోధుల త్యాగములను కొనియాడుచూ, బాధలకు లోనైనవారిఎడ హృదయపూర్వకమైన సానుభూతినివెల్లడిస్తున్నారు.

ఆగస్టు ఆశాజ్యోతి

విడుదలైనపిమ్మట మహాత్ముని వ్యాఖ్యానానుసారం సమిష్టి సత్యాగ్రహాంశము మినహాగా ఆగస్టుతీర్మానానికి ఆంధ్రకాంగ్రెసువాదులందరు కట్టుబడివుంటారని ఇందుమూలంగా ప్రకటించడమైనది.

వర్కింగ్ కమిటీదే ఆఖరుమాట.

స్టూవర్టు గెల్డర్ ద్వారా గాంధీజీతెల్పిన అంశముల కేమాత్రం తక్కువఅయినప్పటికీ ఏ పరిష్కారమూ అంగీకారయోగ్యంకాదు.' భూలాభాయ్ తేజ సప్రూ గారు ఈసంగతిని గమనించవలెనని సభవారు కోరుచున్నారు.

ఆర్డినెన్సుల పాలనద్వారా అధికారాన్ని ప్రజాయత్తంచేయడానికి ఇష్టపడని ప్రభుత్వవైఖరి స్పష్టమైంది: కాంగ్రెస్వర్కింగ్కమిటీ విడుదలై చేసే ప్రతిపాదనలే అంగీకరించబడగలవు. గాంధీజీ నాయకత్వాన జాతీయస్వాతంత్ర్యంకోసం కృషి చేస్తారని ఆంధ్రి కాంగ్రెసువారులందరూ తమ విశ్వాసాన్ని తెలియజేస్తున్నారు.

మత సామరస్యానికి. బ్రిటిష్ఇండియా సంస్థానాల సన్నిహిత సంబంధంకోసం మహాత్ములుజరిపే కృషికి తోడ్పాటునిచ్చెదమని ఆంధ్రకాంగ్రెసువారులు ఇందుమూలంగా తెలియజేస్తున్నారు.

ఉరిశిక్ష కూడదు.

రాజకీయనేరములకు ఉరిశిక్ష వెయ్యరాదనీ, రద్దు చెయ్యవలెననీ కోరుతున్నారు.

చెన్నరాష్ట్రంలోని రాజకీయఖైదీలయెడ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, బాధితులకు, వారికుటుంబములకు సహాయంచేయుటకు ఒక ఉపసంఘాన్ని నియమించడమైనది.

నూలుకోటా.

840 గజాల వడికిననూలును సభ్యుల ఏటేటికి చందాగా చెల్లించవలెను.

చెన్నపురిలోజరుగు సంకీర్ణ మంత్రివర్గాల ఏర్పాటుప్రయత్నాన్ని ఖండించడమైనది.

మనఅసెంబ్లీ నియోగించిన ఉపసంఘముల వివరాలన్నీ వచ్చేవారం ప్రకటిస్తాము.

కార్యవర్గం

అధ్యక్షులు శ్రీ కల్లూరు చంద్రమౌళి, ఉపాధ్యక్షులు శ్రీ క్రొవ్విడి లింగరాజు, ప్రధానకార్యదర్శి సీలం సంజీవరెడ్డి, సంయుక్తకార్యదర్శులు శ్రీయుతులు శరణు రామస్వామి, రంగారెడ్డి.

సభ్యులు శ్రీమతులు రత్నమాంబ, మూల్పూరు చుక్కమ్మ, శ్రీయుతులు గోపాలరెడ్డి (నెల్లూరుజిల్లా) పి. పార్థసారథి (కడప) పాపన్నగుప్త (చిత్తూరు) కల్లూరు సుబ్బారావు (అనంతపురం) హెచ్. సీతారామరెడ్డి (బళ్లారి) నివర్తి వెంకటసుబ్బయ్య (కర్నూలు) కాసు బ్రహ్మానందరెడ్డి (గుంటూరు) కొల్లిపర సూరయ్య (తూర్పుకృష్ణ) అయ్యదేవర కాళేశ్వరరావు (పశ్చిమకృష్ణ) మాగంటి బాపినీడు (పశ్చిమగోదావరి) మల్లపూడి పళ్లంరాజు (తూర్పు గోదావరి) తెన్నేటి విశ్వనాథం (దక్షిణవిశాఖ) కాకూరు రామకృష్ణరావు (ఉత్తరవిశాఖ) వేముల కూర్మయ్య, గొట్టిముక్కల వెంకన్న, ఇస్మాయిల్ఖాన్, మరీద్ ఖాన్, బాబులాల్.

* * *

నారాయణ, నారాయణ!

అంతలో కుంతం, ఆదివారంలో సోమవారం అన్నట్లుగా ఈ సభలో కమ్యూనిస్టు (కాంగ్రెస్?) యం. యల్. ఏ. కొత్రగడ్డ నారాయణరావుగారి ప్రవేశంతో ఒక చిన్నయుద్ధకాండజరిగి సమసిపోయింది. ఈయనను కమ్యూనిస్టుగా ఎరిగిన కాంగ్రెస్ వాలంటీర్లు, మొదట అటకాయించి, పిదప పెద్దల ఉత్తర్వు పొంది లోపలికి పంపించారు. అటకాయించగానే గోపాలరెడ్డిగారికి నారాయణరావుగారు చీటీపంపినారు. దానిమీద నేను కమ్యూనిస్టునుకాదు అని తెలియజేస్తే రప్పిస్తామని కల్లూరు సుబ్బారావుగారు వ్రాసి తిరిగి పంపగా, అట్లేనన్నట్లుసుబ్బారావుగారిని వ్రాతమూలకంగా సమాధానపరచి, నారాయణరావుగారు లోపలికివెళ్లారు, వెళ్లినపెద్దమనిషి మాట్లాడక వూరుకుంటేపోలే; నన్నెందుకు అటకాయించారో చెప్పండని పదేపదే మాట్లాడేసరికి అసలీపెద్దమనిషి తత్వమేమిటని సభలో నలుగురూ అడిగి, అంత నారాయణరావుగారు చీకాకుపడి విదిలించికొట్టి, బయటకు పంపుచేయించుకుని వస్తూ, స్వయంగా కొన్నివందల మంది లాఠీపాణులైన రౌడీలను వెంటపెట్టుకవచ్చి రణరంగం నడిపిస్తున్న ఫీల్డ్ మార్షల్ సుందరయ్య ప్రేరణ కారణంగా కాస్త చేయిచేసుకుని. కడపట దేహశుద్ధి కొంచెంలో తప్పి. వెళ్లినారు.

ఏతత్కార్యక్రమం ఎట్టిదనః

నారాయణరావ్ ప్రవేశించబోయేసరికి "ఇదో రహో కామ్రేడ్!" అన్నారు గేటువద్ద వాలంటీర్లు. కన్వీనర్ కల్లూరు సుబ్బారావుగార్కి యీవిషయం తెలుపుచేయగా వారు "కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు ప్రవేశార్హతలేదని" ఖచ్చితంగా తేల్చిచెప్పేసరికి, "నేను కమ్యూనిస్టుపార్టీ సభ్యుడనుకానని వ్రాసిస్తే కార్డు పంపుతామని చెప్పగా" కార్డు పంపమనిచెప్పి పుచ్చుకొని కామ్రేడ్ వెళ్లారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులైన మాగంటి బాపినీడుగారి స్వాగతవచనాల అనంతరం సభకు అధ్యక్షత వహించిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు కాంగ్రెస్ అసెంబ్లీల నిర్మాణావశ్యకత, నిర్మాణకార్యక్రమం, కాంగ్రెస్లో క్రమశిక్షణ మున్నగు అంశములపై అధ్యక్షోపన్యాసమందు ప్రసంగించారు.

సభలో ప్రవేశము నర్థించి, పొందిన నారాయణరావుగారు తన్ను "ఉదయం పోస్టువద్ద వాలంటీర్లు లోనికి రానీకుండా అవమానపరచారు, దీనికేమి సంజాయిషీయిస్తారు?" అని అధ్యక్షుని ప్రశ్నించారు. ఆవిషయం తర్వాత ఆలోచించుదామని అధ్యక్షులవారు జవాబు చెప్పినమీదట, శ్రీ కల్లూరు సుబ్బారావుగారు తమ నివేదికను సభకువినిపించారు. పిమ్మట మళ్లీ నారాయణరావుగారు లేచి తమ ప్రశ్నను మళ్లీ వేశారు.

అంత సభలో కలకలం బయలుదేరి "అసలీయన కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగదా? సభలోకెట్లా రానిచ్చారు?" అని ప్రశ్నించటం మొదలెట్టారు. దానిమీద కన్వీనరుగారు తమకు, నారాయణరావుగారికి జరిగిన సంభాషణను వివరించి "నారాయణరావుగారు కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగాడని దానివల్ల తెలియుటచే రానిచ్చాము" అని చెప్పారు. కాని ఒకరులేచి "అయ్యా మరి ఆయన యిది ప్రజాయుద్ధమంటున్నారే" అని ప్రెసిడెంటుగారి నోటీసుకుతెచ్చారు. శ్రీ కొమ్మారెడ్డి ఆంజనేయులుగారు లేచి "ఇదంతా యెందుకు? అసలుఇయన రంగు బయటపెట్టమనండి" అని అన్నారు.

అంత సభాఉద్దేశ్యం ప్రకారం అధ్యక్షులు శ్రీ కాళేశ్వరరావుగారు నారాయణరావుగారిని ప్రశ్నించారు.

"మీరు యిది ప్రజాయుద్ధమంటారా? లేదా? అని ప్రశ్నించి సమాధానం చెప్పవలెనని [illegible] యున్నారు.

దానిమీద "మీరెవరు నన్ను ప్రశ్నించటా కి" అని సభా సాంప్రదాయాలు. మర్యాదయుమెరిగియుండవలసిన కామ్రేడ్ శాసనసభ్యుడు అధ్యక్షుని అవహేళనచేశారు. అంత అధ్యక్షులు 'అయ్యా పనే, సభ వదలి దయచేయండి" అని ఉత్తర్వుచేశారు.

"నీకుంటేప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన అవసరంలేదు. నీవు నన్ను బయటికి వెళ్లమనేంతటి వాడవా? చూడు ఎంచేస్తానో" అంటూ కామ్రేడ్ నారాయణరావు సభనుండి వెళ్లిపోతుండగా శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య విద్యాలయ గేటువద్ద బయట నిర్మింపబడిన బొంగు వాసాల మీదనుండి దూకి, గేటుమీదకు యెక్కి "నారాయణరావూ! నీవు బయటికి రాబాకు. నిన్నేంచేస్తారో చూస్తా"గా అంటూ "హింస ప్రయోగించైనా నారాయణరావును సభలోనే నిలబెడతానని ప్రతిజ్ఞచేయటం జరిగింది, అందువల్లనే నారాయణరావు జాతీయ యువకునిపై ఒకదెబ్బ తీశాడు. ఈవిషయం విచారింపగా నాకుదొరికిన భోగట్టాయిది.

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీవారు శ్రీ సుందరయ్య నాయకత్వమున 200 మంది లాఠీపాణులౌ కమ్యూనిస్టు యువకుల నాక్రిందటిరోజుకే యేలూరుకు దించారట. కాంగ్రెసువాదులు తక్కువ సంఖ్యాకులుగా వుంటేట్లయితే. లాఠీలతోవారిసభను విచ్ఛిన్నంచేసైనా తమసిద్ధాంతములు, భావాల నంగీకరించు తీర్మానాలు చేయాలనే తలంపులోవున్నారట.

సుందరయ్య అవిధంగా మద్దతు యివ్వటంవల్ల "తన పార్టీవాళ్లూ 200 గూండాలు లాఠీపాణులై వస్తున్నారుగదాయను భ్రమతో సభనుంచి పోతూ పోతూ యలవర్తి వెంకటనరసయ్య అను ఒక జాతీయయువకుని నారాయణరావు చెంపదెబ్బ కొట్టాడు. అంత సంరక్షకులు ఆయన యెదుట తిరుగగా నారాయణరావు తిరిగి ఆతన్ని నాల్గు దెబ్బలు కొట్టినపిమ్మట, తమ యువకుని రక్షించుకొనుటకై జాతీయయువకులు నారాయణరావుమీద పడ్డారు. సభలో దాదాపు వెయ్యిమందిదాకా ప్రతినిధులు, ప్రేక్షకులు వుండటంవల్ల, తమలాఠీ పని సాగదని కామ్రేడ్స్ తిరోగమించారు.

కొట్లాట సర్దటానికివెళ్లిన శ్రీ మాగంటి బాపినీడు గారిని పట్టుకొని "అరే బాపినీడూ బయటికిరా. నీ పని యేమౌతుందో చూసుకో" అని సుందరయ్య గేటుఎక్కి అసభ్యంగా ప్రేలటం యెందరో విన్నారు.

నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

అధికారవర్గం

పాతసూపరెంటుగారు 11 తేదీ యక్స్‌ప్రెస్సులో వెళ్లుతున్నారు.—వీర్నిగూర్చి రెండు మంచిమాటలు చెప్దామంటే కాస్తనవ్వవచ్చడంలేదు; అనుకున్నదాన్ని వెళ్ళగక్కడామంటే ధైర్యంచాలడంలేదు. కాబట్టి "మౌనేన కలహంనాస్తి"—

కొత్తసూపరెంటు పెళ్లిగానియువకుడు. తెలివితేటలుగల్లవ్యక్తి. కార్యదక్షుడు అంటున్నారు. "కుడిచేతో కూరాకు రుచెందుకు అడగడం"—

కన్నెబాబుగారిని వెంకటగిరి సబ్‌ఇన్‌స్పెక్టరుగా వేశారట. బాబుగారూ: 1931—32 సం॥ల గలాటాలు తమకెరుకునురో లేదో? తిరుగా ఆవేపరిస్థితులువచ్చి కూర్చున్నవి. న్యాయమైన గుర్తింపుకి వెయ్యి కండ్లతో మెలగాలె. గతపర్యాయం పగదాలు చెల్లి గుఱ్ఱంమీద మోజాతో రోళ్ళుదర్దారు. సుబ్బన్న నాయుడుపేట చూర్పుభూములకమిషనుతో జారిపడ్డారు. నాయుడు శకారతక్రియంతో బిడ్డను గోల్పోయ్యారు. జగన్నాథుడు గొంతువరకు మెక్కి చివరలో కూరుకపొయ్యారు. ఇవి పూర్వజన్మవృత్తాంతాలు. తమకు మామనవి యేమిటంటే: ముందువెనుకలు ఆలోచించి. పౌండరపతక జాగ్రత్తగా రథంనడిపి ఉభయలోకాల్లో ధన్యులవుగమ్మని ప్రార్థన. మరేంలేదు కొత్తవారు కాబట్టి యింతదూరం చెప్పవలసి వచ్చింది. క్షమించండి—

పోలీసువారుప్రింటింగు టెండరునోటీసు పంపారు, దానిలో టెండరు ఆఖరుగడువు 20—2—45 అని నిర్ణయించారు. అంటే మనపోలీసువారికి 1945 ఫిబ్రవరికి యిన్నితేదులుండేదిగూడ తెలియదన్నమాట. వారేవా !:

కావ్యపఠనగోష్టి

శరావస్తువు నాదబ్రహ్మోపాసకుడు. "త్యాగరాజ" జీవిత అమరగాథకు సంబంధించినది. రచయితలు కె. యం. కృష్ణమూర్తి, యన్. యస్ కృష్ణమూర్తి యను కృష్ణద్వయం. సంధానకర్త సినీమా వ్యాపార కళోపాసకుడు మన రామాంజంశెట్టి. సభనలంకరించినవారు 6 గురు న్యాయమూర్తులు. పురాణ ధర్మోపదేశకుడు నోములఅప్పారావుగారు. యింకను పలువురు పెద్దలు. సందు పేరోలగమున 4 తేదీ కావ్యపఠనం జరిగింది. నాటకప్రదర్శనం మార్చినెల 15 తేదీకి ముహూర్తనిర్ణయమైంది. నేత్రశ్రవణపేయం. వారు హృదయానందం—

అవీ-ఇవీ

జవుళీవ్యాపారులు, యినపసంగళ్ల కామందులువలెనే ఇతర బట్టలవర్తకులు. కమీషనుకొట్ల యజమానులు ఆదివారం మూతవేయ దలచినారనిని వర్తక గుమాస్తాలందరం సంతోషిస్తున్నాం. మనకొక సంఘం లేకపోవడం శోచనీయం అంటాడు ఒక వర్తక గుమాస్తా.

....

రాజాగారి కళాశాల ఫిజిక్సు లెక్చరర్ వి. ఎ. మోసెస్ గారికి 5 వ తేదీన మ్యాథమాటిక్సు అసోసియేషన్ వీడ్కోలు జరిగింది. 6. 7. తేదులలో కూడాకళాశాలలో పేరిటవీడ్కోలు సన్మానంజరిగినవి.

....

ప్యూనిటివ్‌పన్ను 1940 నుండి 45 వరకు అమిత దీర్ఘకాలం విధింపబడినదపి, గత 2 సంవత్సరాలుగా గలాటాలేమిలేక పురం ప్రశాంతంగానే వున్నది గనక నూతన సంవత్సరారంభంమైనా ఈపన్ను విధింపు మానివేయవలెనని గవర్నమెంటును కోరుతూ 4 వ తేదీన పురమందిరంలో జరిగిన పౌర సభలో తీర్మానమైంది. సుంకు శంకరనారాయణ బి. ఎ. ప్రతిపాదకులు. కా. రామనాధం బి ఎ. సెకండరు. ప్రెసిడెంటు షైదా—

....

[illegible] గోదుమరేషన్ ప్రవేశించింది మొదలు అది యెట్లాచేసుకొని తినవలెనో ఆనేది చాలామందికి తెలియడంలేదు. గనక మద్రాసులోమాదిరి యిక్కడా కూడా అదిచేసుకునేవిధం ప్రదర్శనంద్వారా చూపెట్టితే ప్రజలు కొంతతెలుసుకొంటారు. గోదుమలు ప్రవేశపెట్టినచోటంతా యీవిధంగానే యెగ్జిబిషను ద్వారా ప్రజలకు నేర్పడం మంచిది.

....

బ్లాకుమార్కెట్టు గోల మాకేమీ తెలియదని నంతకాలు పెట్టమని చేనేతవారం బాధిస్తున్న వెంకటగిరి రంగానికి ప్రగిడ కోటయ్య ప్రభృతులు విచారణకు వెళ్ళారని వార్త. అటు రైతులచిక్కు, యిటు చేనేతవారిచిక్కు. అన్నీ వెంకటగిరి మార్కెట్టులోనేనా ?

....

ట్రంకురోడ్డున కాలేజీ-హిందూసభ మధ్య ప్రదేశంలో అదేం పోయ్యేకాలమో రోడ్డుమీద 'అన్న కర్మగార ఉపాకర్మ' అన్నట్లు యెర్రదుమ్ము పరుపుచేశారు. కారో, బస్సో వెళ్లినప్పుడంతా అరగంట సేపు ఆదుమ్ము ఆ దారినపడిదేవారి నాసాపుటాల్లో కళ్లల్లో ఘ్రాణకోశాల్లో ప్రవేశించి రెక్కాముక్కా ఆడనివ్వడంలేదు. ఇంజనీరింగు శాఖకు పిచ్చిపట్టిందా ఏమిటి? మునిసిపల్ అధ్యక్ష ఉపాధ్యక్షులకు ఈ దుమ్ము ఎందుకు ధ్యానానికిరావడంలేదో? కమీషనరుగారైనాకొంచెం చిత్తగిస్తారా?

....

దుప్పూరు చాలకోటయ్యపర్మిట్ లేకుండా బియ్యం తెచ్చాడన్న నేరానికి విధించిన శిక్షమీద డిస్ట్రిక్టుకలెక్టరువద్ద జరిగినఅపీలులో 5 తేదీతీర్పుచెప్పారు. నెల శిక్షకుగా అనుభవించిన 23 దినం ఖాయంచేస్తూ, రు 100 లు జుల్మానా అట్లనే వుంచారట.

....

ట్రంకురోడ్డు జయలక్ష్మిస్టోరులో యు. యస్. ఎ. ఫౌంటెన్‌పెన్ నిబ్బు, టవేరియా పెన్సిల్లు లేవన్నారట. రామమూర్తిగారువెళ్లి వెదికితే 17 ఫౌంటెన్‌పెన్ నిబ్బులు, 8 పెన్సిళ్లు ఉన్నవట. వాటిని స్వాధీనపెట్టుకున్నారు. కేసువిషయం తర్వాత.

....

విశ్వవిలాస జమ్ములమడక, సుంకర నారపరెడ్డి ధార్మ విజ్ఞానవతి మహాలక్ష్మమ్మ సొంతకంటే దావిదో యుందని ఒకరు వ్రాస్తున్నారు. "సుకృతీ గణాయుః" అన్నారుగదా ?

....

ఆంధ్రఆయుర్వేద పరిషత్తు ఓషధి ప్రస్థానం ఉదయగిరి సంజీవి కొండలో ఫిబ్రవరి 24. 25, 26 తేదులలో జరుగుతుంది. అమృతోదయ వైద్య నాటకమున్నూ, రామదాసు ఘంటసాల నాటకమున్నూ ప్రదర్శింపబడుతవి.

....

కోటప్పకొండ ప్రయాణీకులు తమ ఉపయోగానికి తగినంత బియ్యం తీసుకపోవాలంటే ఆయా గ్రామ మునసబ్‌లవద్ద వివరంగా పర్మిట్ పొందితేనే తప్ప, లేకుంటే తీసుకపోవడానికి వీల్లేదని కలెక్టరువారు వుత్తర్వుచేశారు.

....

కస్తూరిబా స్మారకనిధి సమావేశ సందర్భంలో సాంబమూర్తిగారువచ్చి యీ 9 మధ్యాహ్నమే వెళ్లుతున్నారు.

కాశీశ్వరరావుగారు యీదినం (9 తేది) మధ్యాహ్నం వచ్చారు.

బజారుధరలు

పాతమొలగొలుకులు		150	0	0
కొత్త మొలగొలుకులు		146	0	0
ఆర్లగడ్డ		138	0	0
పాతకేసర్లు		130	0	0
పాతఊళ్ళవడ్లు		125	0	0
రాగులు		180	0	0
జొన్నలు		200	0	0
సజ్జలు		210	0	0
ఉలవలు	తూము 1-కి	12	4	0
పిల్లిపెసర	..	20	0	0
మిరపకాయలు	వీశె 1-కి	1	8	0
చింతపండు	వీశె 1-కి	0	14	0

వెండి, బంగారుధరలు.

సవరన 1-కి	48-8-0
సవరయెత్తు బంగారు	45-0-0
పాల్లాకు బంగారు	78-0-0
100 తులాల వెండి	128-0-0

యుద్ధం

యూరపుయుద్ధం ముగియవచ్చింది. స్వతంత్రజర్మన్‌కమిటీ సైన్యాధిపతులకు రణరంగంలోని నాజీ సైన్యాధిపతులకుమధ్య ఏదో లోపాయకారం జరిగింది. జర్మనీ ప్రధాననగరానికి 30 మైళ్ళలోకి రష్యన్లువచ్చారు యుద్ధవిరామసంధికి జర్మన్లు ఎదురుచూస్తున్నారు.

• • •

చైనారంగంలో గతశనివారం కాంటన్-హాంకో రైలుమార్గంలో ఒక విమానాశ్రయం జపాన్‌వశమైపోయింది.

• • •

ఫిలిప్పైన్‌దీవుల ప్రధాననగరం మనీలా మిత్రబలవశమైనది. ఇక దక్షిణ చైనాకోస్తాలోన దెబ్బతీయడానికి జనరల్‌మెకార్థరును మిత్రమండలి నియోగిస్తుందని అనుకుంటున్నారు. ఇక్కడ మళ్లీ చాంగ్-కైషేక్‌తో పేచీలా! అని ఇంకోమాటకూడా వినబడుతున్నది

• • •

బర్మారంగంలో రామ్రీదీవిప్రాంతంలో మిత్రబలపురోగమనం సంతృప్తికరంగావున్నది.

అగ్రరాజ్యత్రయ సభకువెళ్లే శ్రోతలో ఫిబ్రవరి 1 న పర్బీల్ వద్దవిమానం కాలిందని. అందులో 15 మందికి మరణం, 5 గురికి గాయాలు సంభవించినవని తెలుస్తున్నది.

ఆచార్య రంగాగారికి రు. 1,116 సమర్పణ

వైదపాడులో 3వ తేదీన జరిగిన పశ్చిమగోదావరి ధాన్యం ఉత్పత్తిదార్ల సభకు అధ్యక్షతవహించిన ఆచార్య రంగాగారికి అగ్రిమరైతుల పక్షాన డాక్టర్ మూల్పూరు రంగయ్యగారు రు 1,116 లు సమర్పించారు. రైతుక్షేమం కొరకు జరిగే ఏకార్య కలాపానికైనా దీనిని వినియోగించదమన్నారు.

నేటి వెంకటగిరి పరిస్థితులు

—మా విలేకరి.

7 తేదీ లోపల కంచె మొత్తాలు కట్టాలె.

రాజాగారు 7 తేది లోపల నిర్ణయించిన కంచె మొత్తాలు కట్టకపోతే పశువులను దొడ్డికి కొడతాం అని టాంటాం వేశారు.

ఇది చాలా ఆశ్చర్యంగావుంది. కంచెపుల్లరులు కడతామని దేవిడీచుట్టూ తిరగడం, రావువులనాయుడుగారి ఘనమైన ఆశ్రయాన్ని అర్థించడం జరిగి విసికి వేసారి, స్థానికాధికారులలో చెప్పుకొని, కర్తవ్యతామూఢులై, సుమారు 50 గ్రామాల రైతులు 6 వేలుదాకా మనియార్డరుచేసి, ఆ మొత్తాన్ని జమీందారు తీసికోక తిరగ్గొట్టడం పాఠకులకు తెలిసిన విషయమే.

యిప్పుడు 7 తేది గడువుపెట్టి ఒకటి రెండు రోజుల్లో దూకండి. లేకుంటే ఖరోరావ్ చేస్తామనడం ఏదోయెత్తుగా కనిపిస్తుంది.

ఈ తడవకికూడా రైతులు మామూలు కంచెపుల్లరి మొత్తం చెల్లిస్తామంటారు, కాని యెస్టేటువారు నూటికి ముప్పయివంతున హెచ్చు కట్టమంటారు. యిదీ తకరారు.

1932 సం॥ కలెక్టరుగారి మధ్యవర్తంక్రింద జరిగిన రాజీషరత్తులే ఎస్టేటువారు ఉల్లంఘిస్తామంటే, యిక కట్టుబాటు, నీతి, నియమము, ఏవిధంగా నిలబెట్టుకోవాలనో పెద్దలే చెప్పవలసి వుంటుంది.

తకరారు తీర్మానించండి, మేము కంచెపుల్లరులు చెల్లించుకొంటామో దేముడా అని రైతులుఅధికార్లచుట్టూ, రాజాగారిచుట్టూ తిరుగుతుంటే, తకరారు అట్లేవుంచి 7 తేది లోపల చెల్లించకుంటే పశువుల దొడ్డికి కొడతామనడం కయ్యానికి కాలుదువ్వడంగా కనిపిస్తుంది.

అసలు కంచెలు రైతుల స్వాధీనంలోవుంది. యీ పసలీలో యెప్పటినుంచో రైతులు మేపుకుంటూవున్న భూముల విషయంలో, పుల్లరులు రాబట్టుకోవచ్చుగాని యీనాడు అక్రమంగా పశువులను అడ్డగించి దొడ్డికి కొడతామనడానికి చట్టంమాత్రంఎట్లావప్పుకుంటుందో?

రాజాగారిని 12 తేది దర్శిస్తారు.

గత 31-1-45 తేదీన జరిగిన తాలూకా జి॥ రైతుసంఘ తీర్మానంప్రకారం 12-2-45 తేది సా 4 గంటలకు 9 మంది కమిటీసభ్యులు రాజాగారిని దర్శించబోతున్నారు. అప్రకారం రాజాగారికి వ్రాశారుగూడ

కుష్ఠు

కవిభూషణ, శ్రీ ఆనందచంద్ర మిశ్రా, బి. ఎ., సి. టి.

బి. హెడ్, మాస్టర్, పయాగడ్,
పయాగడ్ సంస్థానం, పూరిజిల్లా. 1944 మే 20.

మహాశయా !

కుష్ఠుకు, మీ ప్రఖ్యాత ఔషధాలను తెప్పించి వాడుతున్నతరవాత రోగికి గుణం కనిపించిందని మీకు తెలియచెయ్యడానికి చాలా సంతోషిస్తున్నాను. మీ చికిత్సకు పూర్వం ఎన్ని ఇంజక్షన్లు ఇప్పించినా రోగిని. బాధపెట్టడంతప్ప గుణం ఏమీ కనిపించలేదు.

మీ ఫస్ట్‌క్లాస్ డబ్ల్యు. యల్. సి. పి మొదట సేవించినదానికే అతడిలో ఆశ్చర్యకరమైన మార్పులువచ్చి, మీ చికిత్సను ఇంకా పొందవచ్చని విశ్వాసం కలిగింది. అతడు ఇప్పుడు కులాసాగా వున్నాడు. ఇల్లు నిలబెట్టి, సౌఖ్యం చేకూర్చినందుకు అతడి ధన్యవాదాలను మీకు అర్పిస్తున్నాడు. మీ ఫస్ట్‌క్లాస్ చికిత్స, చాలా ఖరీదైనప్పటికీ అమోఘంగా పనిచేసింది.

కుష్ఠుతో బాధపడుతున్నవారి ఉపయోగార్థం, ఈ నా లేఖను వినియోగపరుచుకోడానికి అంగీకరిస్తున్నాను. ప్రపంచంలోవున్న ఇతరఔషధాలకంటె మీఔషధాలనేవారు వాడితే మంచిదని నా సలహా.

మీ విశ్వాసపాత్రుడు,
ఆనందచంద్ర మిశ్రా,

రెడ్డి అండ్ కంపెనీ (రిజిష్టర్డు) గోపాలపురం, తణుకు.

తారుమారు — భలేపెళ్లి.

హాస్యపు చిత్రాలు తెలుగులో అంతగాలేవు. ఉన్నమట్టుకు యేమంత రుచికరంగా గూడలేవు.

'తారుమారు-భలేపెళ్లి' ఈరెండు చిత్రాలుగూడ హాస్యపక్కీలో నిర్మించబడినవే. కాని ప్రథమ చిత్రంలో హాస్యపు పోకడలన్నా కనిపిస్తవిగాని. 'భలేపెళ్లి' రామ రామ!! ఇంతటి అధ్వాన్నపుచిత్రం 'నభూతో నభవిష్యతి'. ఇట్టి అధాన్ చిత్ర నిర్మాణం వల్ల ఆంధ్రుల అభిరుచి, కళాభిజ్ఞత, ఇట్టివేనని సభ్య ప్రపంచం నవ్విపోతుందేమోనని సిగ్గుగావుంది.

హాస్యచిత్ర నిర్మాతలకు కొన్నిసూచనలు:-అంతా హాస్యపువిలింకంచె సందర్భోచితంగా, ఉపాంగంగా హాస్యంవుంటే బాగారాణిస్తుంది. వీటికి పనికివచ్చే కథలు యెన్నో పల్లెవారంలోవున్నవి. అట్టివాటిని కథావస్తువుగా యేరుకొని పండిత పామరజన రంజకంగా నిర్మిస్తే బాగుంటుంది. ఆంధ్రదేశంలో. 'శతశ్లోకేన పండితః'. 'మర్యాదరామన్నకథలు'. 'పరమానందయ్య శిష్యుల కథలు' .'రామాయపట్నం మత్స్యస్తం' యీలాంటివెన్నో వాడుకలోవున్నవి. మరిన్నీ ఆయాప్రాంతం వాడుకలో ఉన్నకథలైతే ఆయాజాతికి బాగానచ్చగలంవుగూడా. తమిళ చిత్రాల్లో మాదిరి మొరటు హాస్యంగాకుండా చూడండి.

స్టుడియో వార్తలు

జగదీశుడు 'పండిత జగన్నాథరాయల' ఆస్థాన పరివారాన్ని యేరుకొనే పనిలోవున్నాడట. కాంచనమాల యీమధ్య కొంచెం తేరుకుంటున్నదని వార్త. అదినిజమైతే రావుగారిదృష్టి పునర్జన్మలో ప్రథమతః ఆమెమీద పడుతుందా? అనే సందేహంవుంది. గౌరీనాథశాస్త్రిగారి 'చెప్పులవి పిలవురాలా-శీమకమలాలా?', అనీగూడా అన్వేషిస్తున్నట్టు వూహ.

* * *

ఆ భీష్మాచార్యుల నిర్యాణానికి ఉత్తరాయణపుణ్యకాలాన్ని అన్వేషిస్తే ఈ 'భీష్మా'చార్యులు విజయయాత్రకు మహాశివరాత్రిపర్వదినాన్ని ముహూర్తంగా నిర్ణయించుకున్నాడు.

ఈ చిత్రదర్శకుడు చిత్రపు నారాయణమూర్తిగారు. వీరు నిర్మించిన మైరావణ, దక్షయజ్ఞము, ఆంధ్రుల ఆదరాభిమానానికి గురైనవి కాబట్టి యీ చిత్రంగూడా చూతదగే వుండవచ్చు.

ఈనెల 10 తేది నెల్లూరువినాయకహాల్లో ప్రదర్శింపబడుతున్నది.

* * *

జెమినీస్టుడియోవారు "భక్తచేత" నిర్మిస్తారనీ, నాగయ్య- పుష్పవల్లులు ప్రధాన పాత్రధారులనీ కర్ణాకర్ణిగా వింటున్నాము.

* * *

రాజాగారి గొల్లభామగారు. టారాసిన్పృత్వవారి "గొల్లభామ"లో తమిళ తార 'వసుంధర' గొల్లభామ పాత్ర ధరిస్తుందనివార్త.

నాటకాల పురాణం

చిత్రగుప్తుడు.

"అడవిలోగల నిప్పు, పిడుగులు—కడలిలోగల ఉప్పు చేరి 'ఉప్పులో నిప్పు' అయినట్లు- అబెంచిలో నుంచి ఒకరు, యీబెంచిలోనుంచి ఒకరు దిగి ఒద్దికలులేక, ఒకరి కొకరికి కలవక, 'తీర్థానికి తీర్థం-ప్రసాదానికి ప్రసాదం' అయి నాటకాలు గబ్బుగొట్టి రసాభాసమైపోతున్నవి. ఈ విషయాన్ని పలుమారు మేము నెత్తిన నోరుపెట్టుకొని కొట్టుకుంటూనేవున్నాం. అందరూచెవిటికరడికులే. వినేదెవరు? ఈ విషయాన్నే నాట్యకళాప్రపూర్ణుడు బళ్లారి రాఘవాచార్యుల నోటితోగూడా మొత్తుకుంటున్నారు చిత్తగించండి:-

"ఆంధ్రదేశంలో నాటకాలు అధోగతిపాలు అయిపోయినవి. రిహార్సల్సులేకుండా ఒక నటుడ్ని మరొకనటుడు ఎరక్కుండా నాటకాలు ఆడుతున్నారు. పాశ్చాత్యదేశాల్లో ఒక్కొక నాటకానికి రెండువందలసార్లయినా రిహార్సల్సు చేస్తారు. ఆంధ్రదేశంలో నాటకము ఆడబొయ్యేముందు అసాయంత్రమైనా నట్లురు ఒక్కసారి సంప్రదించనైనా సంప్రదించుకోరు."

ఇకనైనా నట్లురు సంప్రదించుకొని అర్థమం ఒక రిహార్సల్ అయినాజరిపి, నాటకాలు ప్రదర్శించి, ఉప్పులో నిప్పుగాకుండా.

"ఆడవిగల నెల్లికాయకు
కడలింగల రుచికి మైత్రి గలిగిన రేవ—"

సంచరించమని మా ప్రార్థన.

ఈ నెలవు 8 తేదీ ప్రదర్శింపబోయ్యే కురుక్షేత్ర యుద్ధంలో "కురుపాండవులు" సమేకంగా వుంటారో – 'నమ్మక్ అంగార్'గా వుంటారో చూస్తాం.

"ప్రజాశక్తి" పచ్చిఅబద్ధాలు

బందర్ విద్యార్థిసభ

జనవరి 20, 21 తేదుల్లో బందరులోజరిగిన ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ మహాసభను, కమ్యూనిస్టుల వ్యతిరేకసభంటూ పిలమునుమరుగుపరచి. ప్రజాశక్తి ప్రత్యేకవిలేఖరి పచ్చిఅబద్ధాలువ్రాసి. చదువరుల మోసపుచ్చాలను కున్నట్టుగావుంది. యిది పార్టీసభ్యులకు ప్రత్యేకం అంటూ తమ పార్టీవారికి పంపించివుంటే వారు నమ్మేవారేమోకాని, యింకెవరు నమ్మరని మావుద్దేశ్యము.

సభకువచ్చిన ప్రతినిధులు 250 మందనీ, అందులోను ఎక్కువమంది విద్యార్థులుకారని మొదలుపెట్టారు. సభకు 600 మంది ప్రతినిధులు వచ్చారు అందులో అందరు విద్యార్థులే. ఈ వచ్చినవారందరు కాశేశ్వరరావు, రంగాగారి రాజకీయాలను బలపరచేవారే. కాశేశ్వరరావుగారి రాజకీయాలు, రంగాగారి రాజకీయాలు ఒకటే. వారి రాజకీయాలే గాంధిగారి రాజకీయాలు. అలాంటప్పుడు 'కాశేశ్వరరావు ముఠా' అని నిందించడం కాంగ్రెసును, గాంధీని నిందించడమే అవుతుందిగాని, వేరుగాదు. యీవిధంగా వీరు ఒకవంక కాంగ్రెసునాయకులు మాకు సోదరులంటివారంటూ, మరొకవంక ఎట్లా నిందలపాలు చేయుచున్నారో విద్యార్థిసోదరులు గమనించాలె.

నాయకుల వూరేగింపులో యెర్రజండా, ముస్లింలీగుదావుటా, జిన్నాగారి బొమ్మపెట్టుకొని "జోషి జిందాబాద్" అంటూ వూరేగితేనే అది సరియైన వూరేగింపుగా యీ విలేఖరిదృష్టిలో వున్నది. ఈవిధంగా జరగలేదనిగాబోలు తన ఆక్రోశాన్నంతా వెళ్ళబోశారు. వైజ్ఞానిక మహాసభలోజ దాన్ని చెదరగొట్టాలని బయలుదేరిన విద్యార్థిఫెడరేషనే వూరేగింపులో కమ్యూనిస్టుజండా, ముస్లింలీగ్ జండా అవి ఇవి పట్టుకొని వూరేగారు కాని భారతదేశానికంతకు పవిత్రమైందిగా, పూజ్యమయినదిగా భావించి పూజించు త్రివర్ణపతాకము వారి వూరేగింపులో ఎచ్చటను కనబడలేదంటే పిత్రుసంస్థ అయిన కాంగ్రెసుమీద ఎంత నిజమైన ప్రేమవుందేదితెలుస్తుంది.

వీరిలో యింకొక ప్రత్యేకమైన విచిత్రముంది. వారిపార్టీలోనుంచి వారిపాలసీ, వారిపద్ధతుల నచ్చక బయటబడినవారినందరిని అవినీతికరంగా ప్రవర్తించినందున పార్టీలోనుండి వెళ్ళగొట్టినామని" ప్రచారం చేస్తారు. వారి నిరంకుశత్వముకు స్వస్తిచెప్పి బయటబడ్డ పిసాద్ గారు అవినీతికరంగా ప్రవర్తించాడట. అందువలన పార్టీలోనుండి వెళ్ళగొడితే, విద్యార్థికాంగ్రెస్ జండా ఎగురవేశాడట.

తరువాత 21 తేదీ రాత్రి నిరపరాధులయిన జాతీయవాదులనుకొట్టి చెప్పుల తగులలేదంటూ, రాళ్లీ అంటూ, సర్దిపుకేటివ్వలేదంటూ ఎవరోకొట్టారంటూ వ్రాశారు. కానీ యిదంతా పచ్చిఅబద్ధం. కొట్టిన కొంతసేపటికిదొరకిన ఆంజనేయులను పట్టుకొనిచూడగా కూదిగా చెక్కిన కొయ్యబాకు వుండినది. అది ఎందుకనగా బేట్‌మెంటన్ కోర్టు త్రవ్వకొనుటకని జవాబిచ్చారట, పాపం! 1 గంటప్పుడు బేట్‌మెంటన్ కోర్టు త్రవ్వుకుంటూ వుండినాడు! తరువాత కమ్యూనిస్టుఆఫీసుల్లో అరెస్టుఅయినవారు కమ్యూనిస్టులేగాని యితరులుగారు. వారిలో కమ్యూనిస్టు విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి నరసయ్యగారుకూడా వుండినారు. తరువాతరోజ పట్టపగలు గొందిలో నాల్గవఫారం చదువు విద్యార్థిని బాదగొట్టారంటే యీ కమ్యూనిస్టుల ప్రతాపం, పౌరుష్యంఎంతో చూడండి. ఈవిధంగా కమ్యూనిస్టులు అభరుక్కు రౌడీలుగా తయారయి. జాతీయవాదులను కొట్టి తమ రౌడీజమును బయట పెట్టుకొన్న మంచిసీటుగూడా పుట్టవని. అబద్ధపు వ్రాతల వ్రాసి సమర్థించుకొని సంతోషపడ్డారు.

—బందరుసభకు వెళ్ళిన నెల్లూరు ప్రతినిధులు.

పల్లెటూళ్ళు.

నూజవీడు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని విద్యార్థి, యువజన, కిసాన్ కాంగ్రెసులు కలిసి దిగ్విజయంగా జరిపిరి. స్థానిక విద్యార్థికాంగ్రెస్‌సంఘం క్రోసూరు రామానుజయ్యగారి సంపాదకత్వాన 'జాతీయవిద్యార్థి' అను వ్రాతపత్రికను నడుపుతున్నది. 10 వ వార్డు యూనియన్ బోర్డు ఎన్నికలలో ముస్లింసోదరులుకాంగ్రెసుకు అండగానిల్చి జాతీయవాదినేప్రతినిధిగా నెగ్గించినారు. 11 ముస్లింఓట్లలో 8 కాంగ్రెసుకు వచ్చినవి.

పట్టణంలో మసూచికం వ్యాపించివున్నది.

అవనిగడ్డ

స్వాతంత్ర్యదినోత్సవం జయప్రదంగా జరిగింది. అబాలగోపాలం పాల్గొన్నారు. స్త్రీలు అమితోత్సాహంగా పరుగుపోటీలలో పాల్గొన్నారు.

వెంకటగిరి

ఎక్సైజ్ ఆఫీసర్‌గారి ఉత్తర్వుప్రకారం నేతగుడ్డల విక్రయం లైసెన్సుదార్లు గిట్టింపు ధరపై 10 పర్సెంట్, రిటైల్ వ్యాపార్లు 20 పర్సెంట్ లాభంపైమాత్రమే జరగవలెనట. ఇది పెద్దవారికే సాధ్యంకాసే. చిన్నవారికి మాకేమి సాధ్యము? 10.15 మగ్గాలుగల చిన్నవీవర్సును ఉత్తర్వునుండి మినహాయించవని ఆఫీసర్‌గారికి మా ప్రార్థన.

—మాస్టర్‌వీవర్స్.

రైతుగాని రైతు!

కమ్యూనిస్టు పార్టీ నెల్లూరుజిల్లా రైతు మహాసభ ఒకటి ఫిబ్రవరి 25 దిన ఆత్మకూరులో జరుగుతుంది. ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ నాయకుడు సుందరయ్య ప్రసంగంతో సభ ఆరంభం. అధ్యక్షపీఠం కృష్ణ కమ్యూనిస్టు ముక్కామలవారిది, సర్వారాఘుపేట కమ్యూనిస్టు పతాక మెగురవేస్తారు.

దుగ్గిరాల

ఇక్కడ మార్చిలో జరుగుతుందని ప్రకటితమైన కమ్యూనిస్టు ఆంధ్రరాష్ట్ర రైతుసభవారు తమపేర్లు చెప్పి చందాల వసూలుచేయుట అక్రమమనీ, దానితో పర్సుకునైనప్పటికీ రైతుబాహూడా ఆయిన తమకుఎట్టి సంబంధంలేదనీ సిమ్మగడ్డ జగ్గయ్య, వెనిగళ్ల వీరయ్య, జంపాలజగ్గయ్య, పిచ్చయ్య, సిమ్మగడ్డ కోదండరామయ్య గారలు తెలియజేస్తున్నారు.

వెనిగళ్ల సత్యనారాయణగారూ ఇదేమాట చెబుతున్నారు. జంపాల సంగయ్య, మద్దుల వెంకట్రామయ్య (పంచాయితీబోర్డు ప్రెసిడెంటు) గార్లు సభ ఆహ్వానసంఘంనుండి రాజీనామా ఇచ్చారు. తమ అనుమతిలేనిదే పేర్లువేశారని ప్రకటించారు. పంచక్ల కమిటీలో వేసుకున్న వస్నపనేని శ్రీరాములుగారు

—కొరవ 10-వ పేజీలో.

త్వరలో రానున్నది
నెల్లూరు వినాయకకు
ప్రతిభా వారి మహత్తర పౌరాణిక చిత్రము
శ్రీ సీతా రామజననం

— తారాగణం —
★ గగ్గయ్య
★ శిగెల
★ బి. యశా. ★ రాజు
★ పారుపల్లి
★ బలిజేపల్లి
★ నాగేశ్వరరావు
★ లంకాసత్యం
★ కమలాకోట్మిస్
★ ఋష్యేంద్రమణి
★ కామాక్షి ★ కమలాదేవి
★ త్రిపురసుందరి

చిత్ర నిర్మాత. డైరెక్టరు:
జి. బలరామయ్య,

ఫోటోగ్రాఫీ:
పి. శ్రీధరరావు

గోగినేనివారి యింటి వివాహం

జమీన్‌రైతు, చిత్రాంగి, రైతాంగ గ్రంథమాలలకు విరాళములు.

శ్రీ ఆచార్య రంగాగారి తమ్ముడు గోగినేని వెంకటప్పయ్యగారు, తన కుమార్తె సౌ॥ అప్పమాంబ వివాహము 2 తేది రాత్రి నిడుబ్రోలులో జరిపారు. వరుడు కృష్ణాజిల్లా కోలవెన్ను కంఠర్ల ఆదినారాయణరావుగారు. యువకుడు ఇంటర్మీడియట్ చదువుకున్న రైతు.

వధూవరులకు పలువురు బంధు మిత్రులు గొప్ప గొప్ప బహుమతులు చదివిస్తే యేటుకూరి వెంకటనరసయ్య కవిగారు పద్యరత్నాలను చదివించారు.

రైతాంగ గ్రంథమాలకు వధూవరులు రు. 232 లున్నూ, జమీన్‌రైతుకు రు 116 లున్నూ, చిత్రాంగి మాసపత్రికకు రు 50 లున్నూ చదివించారు.

నూత్న దంపతులకివే మా శుభాశీస్సులు. ఎల్లరు యీవిధముగ శుభకార్యములందు ప్రజాసంస్థల, పత్రికల పోషణకు గడంగుదురుగాక యని ఆశించుచున్నాము. —జమీన్‌రైతు

వధూ వరులను శ్రీ ఆచార్యరంగా దంపతులు దీవించారు.

• • •

జమీన్‌రైతు

9-2-45

అసహాయ శూరులు

—///—

ఎయిడెడ్‌స్కూల్ అంటే (ప్రభుత్వ) సహాయంపొందిన బడి అని అర్థం. ఐతే ఇంతవరకూ ఈ పాఠశాలలు నడిపే ఉపాధ్యాయులు కేవలం అసహాయ శూరులైవున్నారని చెప్పక తప్పదు.

ఈదేశంలో పోలీసుశాఖను పెంచడానికి, సైన్యపుఖర్చుకు (శాంతి సమయంలోకూడా) సి. ఐ. డి. శాఖవృద్ధికి ఎంతధనమైనా సర్కార్ ఖజానాలోనుంచి వినియోగం కాగలదుగాని, దేశంలోగల పేదసాదకు కూడుగుడ్డా కల్పించే దానికిగానీ, నాలుగక్షరాలు నేర్పించేదానికిగానీ రాగిదమ్మిడీ అదనంగా ఖర్చు చేయడమంటే ఎంతకష్టం!

మన గవర్నమెంటు కేవలం పోలీససర్కార్ ఐపోవడంచేత, కలవారి ఆస్తిపాస్తుల భద్రతకు, దేశభక్తుల తిరుగుబాటునుండి రక్షణకు, శాంతికీ (స్మశానశాంతి!) సర్కార్ ఖజానా ఉపకరించింది.

యుద్ధంకోసం ఎంతోత్యాగం జరుగుతున్నది. దేనికోసం ఇదంతా! పొట్టబొడిచినా అక్షరంలేని జనాభా పెంపకం కోసరమా! అయ్యవార్లకుచాలు అవిరాకుసిల్లు అనేదుఃస్థితినే కొనసాగించడం కోసమా?

ఇటువంటి స్థితిని సహించడం నాగరికుల లక్షణంకాదు. ఎంతశీఘ్రంగా ఈదుస్థితి అంతమైపోతే అందరికీఅంతమేలు. చైనాలో యుద్ధ సమయంలో విద్యావ్యాప్తికై ఎక్కువగా కృషి జరుగుతున్నది. స్థలాంతరంలో శ్రీ జి. రామచంద్రాగారు ప్రకటించిన ఎయిడెడ్‌స్కూల్ టీచర్ల అవస్థను ఒకపర్యాయం తిలకించండి. ఈ టీచర్ల ఆందోళన అన్నివిధాలా ప్రజామోదం పొందతగివున్నది.

వివాహ మంగళము.

ప్రాయిగారెడు వెన్నెల పూలరెండు
చేరుచున్నవి కల్యాణ సీమకివుడె
గుబులుకొనుగాత మానంద కూటములను
ప్రణయసామ్రాజ్య పదపట్ట బంధురముగ,
 మల్లెతీవవంటి పిల్లమైనందుకు
 మావిగున్నవంటి మగఁడుదొరికె
 పట్టుకొనకమున్న పరిమళ మ్మెగఁజిమ్మ
 పూలఁబంట్ల విట్టి రాలవలయు.
దేశహితముగ మీయిలు దిద్దుకొమఁడు
నదుపురాదర్శ మూర్తులున్నారు వారి
యడుగుజాడల గమనించి నడతురేని
వేసినది వేయిరూపులై వెలుఁగఁగలదు.

—యేటుకూరి వెంకటనర్సయ్య.

ఇనాం ఆక్టు

ఇందులో ముఖ్యమైనవి మూడుపాయింట్లు, ఒకటి ఇనాంగ్రామ విస్తీర్ణంలో వృత్తులకోసం, అమరక వద్దతులకోసం, సాముదాయక వినియోగంకోసం, మంజూరైనభూములు వున్నప్పటికీ, అది ఎస్టేట్ క్రిందకేవస్తుంది. రెండు, మునుపేతీర్మానమైన కోర్టు డిక్రీలుకాయం, వాటిని ఈకొత్తచట్టం రద్దుచేయదు. మూడు, తమ కుడివరంహక్కు-సంగతి ఇదివరకు స్పెషల్ ట్రిబ్యునల్‌ముందు (ప్రత్యేకమైన న్యాయస్థానంఎదుట) వాదించుకొనుటకు ఇనాందార్ల సౌకర్యం కొరకు ఒకస్పెషల్ ట్రిబ్యునల్ ఏర్పడుతుంది.

ఇక ఇనాంరైతుల కర్తవ్యం: దావాలు తీర్మానంగాని, కేసులలో ఈకొత్తచట్టాన్నిచూపించి, న్యాయం పొందవలెను.

అంతేగాక, మజరాలను, అగ్రిగలను, ఇనాం చట్టం క్రిందకుతేవాలని ఆందోళన సాగించవలెను.

లోకాభిరామాయణం

— చండి జగన్నాథం.

మన రాజకీయ వాతావరణంలో ఎంతమార్పు వచ్చిందో చూడండి. త్వం శుంఠః-త్వం శుంఠః అని కీచులాడుకునే ప్రజాపక్షం మహానాయకులు నేడు జాతీయవాద ప్రబోధంచేస్తున్నారు. స్వరాజ్యం రానిదే ఎవరికీ ముక్తిలేదు, పాకిస్తాన్‌లేదు హిందూస్తాన్‌లేదు కనక అందరంకలిసి స్వరాజ్య సంపాదనకోసం పాటుబడదాం రమ్మని ముస్లింలీగ్ డిప్యూటీలీడరయిన నవాబ్జాదా లియాకత్ అలీఖాన్ మనల్నందర్నీ ఆహ్వానిస్తున్నారు.

అన్నిపార్టీలు ఒకటై స్వరాజ్యంకోసంగదా ఇప్పుడు పోరాడవలసింది! కనక అందరంకలిసి నడుములుబిగించి పోరాడుదాంరమ్మని హిందూమహాసభ జాతీయనాయకుడు శ్యామప్రసాద్ ముఖర్జీ పిలుస్తున్నారు.

ఐతే ఖాన్‌గారొక మినహాయింపు, ముఖర్జీగారొక నిర్ధారణచేసి, మాట్లాడుతున్నారు. ఆయనకు పాకిస్తాన్, ఈయనకు అఖండహిందూస్తాన్ కావాలె

ఏ మినహాయింపులు, షరతులు లేకుండా స్వరాజ్యంకోసం నిష్కామంగాపోరాడేది కడకు కాంగ్రెస్ ఒకటే మిగిలింది. ముస్లింలీగ్ నియంతనైనా సరే అధికారం హస్తగతంచేసి వెళ్లమని కాంగ్రెసు బ్రిటిష్ పెత్తందార్లను కోరిందేకాని, కాంగ్రెసు పార్టీకే అంతా అప్పగించి వెళ్లమనలేదు.

బలశాలి తనబలాన్ని చాటింపువేయించడు. దర్శనమాత్రంచాలు. బలవంతుని నల్గురు తెలుసుకొని, గౌరవించడానికి.

నేడు కావలసింది వివిధపక్ష బలప్రదర్శనం కాదు, స్వరాజ్యాన్ని సాధించేటందుకు సర్వోత్తమమైనమార్గం-ఆమార్గం సుగమం కావడానికి అందరంకలిసి కృషిచేసే వుపాయం-కనిపెట్టవలె.

రేపో, ఎల్లుండో స్వరాజ్యం మనదే, కాని నేడు మనంఅందరం బానిసలం. స్వరాజ్యం ఇంకారాలేదు. కాని మనలో మనకీచులాటచూస్తే, స్వరాజ్యం సంక్రమించిన దరిమిలాన పంపకంకోసం ప్రయత్నంచేస్తున్నట్లుగా వుంటుంది. దుర్భ్రమ.

మీరంతా ఒకటైతే స్వరాజ్యం ఈ క్షణాన ఇయ్యం! అన్నట్లు బ్రిటిష్ రాజనీతిజ్ఞులు ప్రకటించడం. పాకిస్తాన్ ఇస్తావా, చస్తావా అని ముస్లింలీగ్, పాకిస్తాన్ ఇస్తావా? ఖబర్దార్! అఖండహిందూస్తాన్ జిందాబాద్! అని హిందూమహాసభ విరుగుడు. అవిరతంగా ప్రహసనం నడుస్తున్నది.

స్వరాజ్యమే వెంటనే కాంక్షించే వారికి దాని సాధనే ఏకలక్ష్యంగా వుండాలె. అందుకోసమై ఆహ్వానంకొరకై వేచివుండక, త్యాగానికి సంసిద్ధం కావాలె.

స్వరాజ్యప్రాప్తి అయినతర్వాత కీచులాటలకు సమయం అంతా మనదేకనక కాసేపు ఈ వ్యష్టిగొడవలను కట్టిపెట్టి సమష్టిలో లీనమై కృషిచేస్తే, వివిధ రాజకీయపక్షముల బహిరంగప్రకటిత జాతీయవాదం సార్థకమవుతుంది.

• • •

'42 సం॥లో కమ్యూనిస్టులు అవలంబించినవైఖరివలన ఈ చిక్కు ఏర్పడినది'—శ్రీ బెజవాడ గోపాలరెడ్డి (ఆంధ్రపత్రిక 4.2-45). కాంగ్రెసుకు, కమ్యూనిస్టులకు వుండవలసిన సంబంధాన్నిగూర్చి పైవిధంగా గోపాలరెడ్డిగారు ప్రకటించారు.

వాస్తవమైనమాట. 1942లో కమ్యూనిస్టులవలంబించిన వైఖరిలోనే దేశద్రోహం. అట్టి దేశద్రోహులను దగ్గరతేర్చి, వారికి లేనిప్రతిష్ఠను మీరు కల్పిస్తున్నారనే మీటోంట్లపై మావంటివారి పిర్యాదు. కాగా, 'అందరిని కడగాపెట్టి, కాంగ్రెసు స్వరాజ్యమును సాధించగలదనుట దుస్సాహసము.' ఇదీ నిజమే. ఐతే ఇది దేశద్రోహాలకు వర్తించరాదని గౌరవపూర్వకంగా మనవిచేస్తున్నాము.

1930 లో కమ్యూనిస్టులంది తెలియనిమూర్ఖం, దరిమిలాన చెంపలు వేసుకున్నారు. 1942 లో వారిచర్య తెలిసినమూర్ఖం. రష్యా విదేశాంగనీతి ఎటు ముఖం చూపితే వీరిదృక్పథం అటే. అందుకై తల్లిరొమ్మునే గ్రుద్దడానికి ఈకృతఘ్నులు పాల్పడినారు. వీరు రష్యా జాతీయవాదులు. జీతంభత్తెములు పొందుతున్న స్టాలిన్‌బాబా ఏజంట్లు, సామ్రాజ్యవాదానికి (సమయానుకూలమైన) జీతంభత్తెంలేని ఏజంట్లు, ఇదీ వీరి ధోరణి ఈనాటికీ.

రాజకీయ సంఘటన విషయంలో అత్యల్పజ్ఞానం గలవారికైనా తెలిసేవిషయం ఒకటున్నది: యుద్ధ సమయమే పార్టీలకుఅగ్నిపరీక్షాకాలం, వాటినైజం అపుడే బట్టబయలవుతుంది, యుద్ధారంభంలోని కమ్యూనిస్టుల సామ్రాజ్యవిరోధం దరిమిలాన శూన్యమైపోయింది. కంచే చేనుమేసింది. మెడలోని పూలదండ విషసర్పమైపోయింది. వాటికే నేటికి ఎక్కడికెక్కడ?

నాడు వీరిని పూజించినవారేగదా నేడు వీరిని అవిశ్వాసంతో చూసేది? దీనికి కారణం వీరిలో

—కొరవ 8-వ పేజీలో.

నెల్లూరు మండల
—విద్యార్థికాంగ్రెస్—

●

నెల్లూరుమండల విద్యార్థికాంగ్రెస్ మహాసభ వైజ్ఞానికసభ ఫిబ్రవరి 10, 11 తేదులందు నెల్లూరు పురమందిరాన జరుగును.

ఎయిడెడ్‌స్కూల్ టీచర్ల అగచాట్లు

●

శ్రీ జి. రామచంద్రరా

ప్రస్తుతము బాలబాలికలను భావి పౌరులనుగా తయారుచేయుట ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులమీద ఆధారపడియుంది.

ఈరోజు 5 సం॥ విద్యార్థి పదిహేను 20 సం॥ల తరువాత పౌరుడగుచున్నాడు. ప్రసిద్ధిగాంచిన గాంధీ నెహ్రూగారలుగూడ ఒకప్పుడు ప్రాథమిక ఉపాధ్యాయునిచేతిలో మెలిగినవారే. అందరము అంతే అనుకోండి!

అయితే ప్రపంచంలో ఇంత ఉత్తమ స్థానాన్ని అలంకరించు, ఇంత బాధ్యత నెరవేర్చుచున్న ఉపాధ్యాయులస్థితి కడు శోచనీయము. జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగున్నాయి. కానీ ఎయిడెడ్‌స్కూలుటీచరు జీతముమాత్రము యథాప్రకారం స్కేలులో యుండినది. ఈ కొద్దివేతనముతో ఉపాధ్యాయుడు తన జీవితనావను నడపటం, చాల కష్టం, అందుచే ఇతరత్రా చూచుకోవలసివస్తున్నది. ఇందువల్ల విద్యాభివృద్ధికి కుంటుపడుతుంది. కుంటుపడుచూయున్నది. మరియు ఈ కొద్దిపాటి జీతములో ఎన్నో కోతలు. అందుచే ఉపాధ్యాయుడు తన పనిని సరిగా నిర్వర్తించడు.

కాబట్టి ప్రభుత్వము వెంటనే ఉపాధ్యాయ కష్టాలకు ప్రధాన కారణమైనటువంటి (1) జీతాలను 20 రూ. స్కేలువరకు, 10 రూ. అలవెన్సు హెచ్చించుట (2) నెలనెలకు గ్రాంట్లు ఇచ్చివేయునట్లుచేయుటను ముఖ్యముగా గమనించాలి.

ఈమధ్యవరకు 14 రూ, స్కేలు, రూ. 4 అలవెన్సు, ఇస్తూవచ్చారు. నిజములో ఉపాధ్యాయునకు 3 నెలల తర్వాత (3 నెలలు పేరు 6 నెలలకు) మూడు 18 రు వస్తుంది. అదీ మంచిస్కూలు అయివుండి, కోతలేమీ లేకపోతే!

3 నెలలకు ఈకొద్దిపాటి జీతముతో ఒక సంసారం గల్గిన ఉపాధ్యాయుడు ఈ ధరలలో ఎలా జీవించాలి? ఇదేమైన ప్రభుత్వము గమనించిందా? లేదు.

ఇప్పుడేమో మరి నాల్గురూపాయలు అలవెన్సు ఇచ్చారని ప్రభుత్వం ప్రకటించింది. అయితేమాత్రం సంసారం పిల్లలుగల టీచరుజీవించాలంటే 20 రూ. ఏమూలకొస్తాయి? కనీసం బోర్డు స్కేలుప్రకారమన్నా ఎయిడెడ్‌స్కూలుటీచర్లకు ఇవ్వాలి. గవర్నమెంటు ఉద్యోగులకిచ్చుచున్నంత అలవెన్సుకూడా యివ్వాలి. ఉపాధ్యాయులజీతాలలో 15% మేనేజింగు కోత తొలగించాలి. స్కూలుసంబంధపు ఖర్చులకు పరికరములకు ప్రత్యేకముగా మేనేజర్లకు ప్రభుత్వమే ధనంఇవ్వాలి.

అప్పుడు విద్యాభివృద్ధి ఎంతో అవుతుంది. ఉపాధ్యాయులు శ్రద్ధతో, బాధ్యతతో విద్యాభివృద్ధికి కృషి సల్పుతారు.

తర్వాత ఒకనెల సిక్కు లీవుయుండే ఉపాధ్యాయుడు జబ్బువల్లగానీ, ఏ ఇబ్బందివలనగానీ, సిక్కు లీవు పెట్టుకొంటే జీతములేదు. అంటే ఉపాధ్యాయులుజబ్బుగాయుండే కాలములో పస్తు చావవలసిందే నన్నమాట. ఇలా యుంటే ఉపాధ్యాయునకెంత నిరుత్సాహమో చూడండి! కాబట్టి నిండుజీతముమీదనే సిక్కులీవు గ్రాంట్ చేయాలి, అనేది ఇంకొకటి.

ఉపాధ్యాయుల ఈ స్వల్పకోర్కెలను ఈడేర్చుటకు ప్రభుత్వము త్వరలోనే శ్రద్ధవహించాలి. ఉపాధ్యాయులు, ప్రజలు, అందరు ఏకంగా ఆందోళన చేయాలి. పత్రికలన్నీగూడ ఆందోళనచేసి ప్రభుత్వానికి ఎయిడెడ్ ఉపాధ్యాయులకష్టాలు తెలియజేయాలి

ఏనాడైతే ప్రభుత్వము ఎయిడెడ్ ఉపాధ్యాయుల మొరాలకించి, వారికష్టాల ఈడేర్చుతుందో అనాడే దేశానికంతా శ్రేయస్సు!

పొదిలెతాలూకా పరిస్థితులు: ★

చెర్వుల రిపేర్లకు రైతులకు పర్మిషన్ ఇవ్వండి.

శ్రీ రావిపాటి మహానంద

ఈ తాలూకా మెట్ట తాలూకా అయినందున పైర్లు వర్షాధారంవల్లనే పండాలె. ఆ వర్షాలుకూడా సకాలంలో పడనందున మంచిపంటలు పండుట లేదు. అందులో ఎస్టేటుప్రదేశంకాన చెర్వుల రిపేర్లు బొత్తిగాలేక వున్న ఆయకట్టెంతో మెట్టన సాగగుచున్నది. అందువల్ల యీ పండినపంట యీతాలూకా అవసరాలకే చాలక యితరచోట్లనుండి వేలకొలది బస్తాల బియ్యం, రాగులు దిగుమతి చేసుకొంటున్నారు.

నీటివసతులు

ఈ తాలూకాలో నీటివసతులెన్నో అబందర స్థితిలోవున్నాయి. వాటిని సరిగా మరమ్మతుచేసిన వేలకొలది యకరాలు సాగై వందలాది టన్నులధాన్యం యితరప్రాంతాలకు ఎగుమతిచేయుటకు వీలుకలిగి వుండేది. ఈ చెర్వులరిపేర్లకు ఎన్నో అర్జీలు రాయబారాలు జమీందారువద్దకు జరిపాము. కాని మా మొరాలకించిన దిక్కులేదు. కొత్తయిరిగేషన చట్టం ప్రకారం ఎన్నోఅర్జీలు ప్రభుత్వానికిచ్చినను విచారణ లేదు. ఈక్రింద నమోదువరచిన చెర్వులస్థితి గమనించండి.

(1) రాజుపాలెం—పొదిలెకు వక మైలుదూరంలో వుంది. యీచెర్వుకట్ట చాలా బాగావుంది. కాని 50, 60 సంవత్సరాల క్రితముగ గండి పడినది. గండి పూడ్చుటకు సుమారు రు. 3000/- ఖర్చు అగును దాదాపు యాభైయకరాలు సాగగును.

(2) అముదాలపల్లె వరదన్నచెర్వుకు రెండు గండ్లు పడినవి 60 సంవత్సరాలక్రితము గండ్లు పడ్డాయి. గండ్లుపూడ్చుటకు రు 5000/- ఖర్చగును. 50 యకరాలకుపైగా మాగాణి అగును.

(3) చిల్మకూరు మొండిచెర్వు: 40 సం॥ క్రితం గండిపడినది. గండి పూడ్చుటకు రు 1500/- ఖర్చు అగును. సాగు 25 యకరాలగును.

(4) వల్లాయపాలెంవద్ద నిర్మలాపురం చెర్వుకు రెండుగండ్లు 40 సంవత్సరములక్రితము పడినవి. యివి పూడ్చుటకు రు 3000/- ఖర్చుఅగును. నూరు యకరాలవరకుసాగుఅగును. యీచెర్వుకు 1934 లో రాజాగారు ఎస్టిమేటుచేసి కంట్రాక్టు యిచ్చారు. మట్టిపనిక్రింద రు 3000/- ఖర్చుచేశారు. రైతులు వుచితంగా కట్టమీదవున్న నాగజెముడు రు 500/- కూలిమోయిన కొట్టినారు. యిదంతా జరిగినా ఎవరో కరణం ఆక్షేపణతేగా రిపేర్లుఆపారు.

(5) గార్లపేటమజరా కొత్తపూడివద్దవున్న కొద్ది చేటిలోనికుంటగండిపూడ్చి, తూముపెడితే సుమారు 40 యకరాలు సాగగును. యిది గండిపడి సుమారు 50 సం॥లైంది. యీకుంటదుక్రిందుగా పొదిలెకొండ వాగునీళ్లు మూసేటిలో కలియుచోట, గార్లపేటనుండి కనిగిరిపోవుదారిలో కట్టవేస్తే సుమారు రెండువందలు యకరాలు సాగగును. వుజ్జాయింపుగా రు 6000 ఖర్చగును.

(6) చలకనూతల వుత్తరవుప్రక్క ఎద్దులపేటిలోవున్న చిన్నచెర్వుకు గండి ముప్పయి సంవత్సరాలక్రింద పడింది. యీగండి బిగించుటకు సుమారు రు 2000 ఖర్చగును. సుమారు 60, 70 యకరాలు సాగగును.

(7) కొండరం మిట్టవద్ద పూర్వం కంభంపాటి పెరుమాళ్లవారివల్ల వేయబడ్డ అంబచెర్వుకు 60 సం క్రితము గండిపడినది. గండిపూర్చితే నూరు యకరాలకుపైగా సాగగును.

(8) బడుగుపేటవద్ద చెర్వుతెగి 40, 50 సంవత్సరాలైంది, యీగండి బిగించితే (ఎస్టిమేటు 2000) దాదాపు 75 యకరాలు సాగగును. దీనికి తూము కూడా పెట్టాలి.

(9) అంగంరెడ్డిపల్లె. యీచెర్వుకట్ట రిపేరుచేస్తే అదనంగా 150 యకరాలు సాగు అగును. ఈచెర్వుకు రెండోతూముపెట్టి అక్కడనుండి కలుజులపాటి వారకు కాల్వత్రవ్విన కనీసం 6, 7 వందల యకరాలు సాగగును, చాలా మంచివనరులున్నవి.

(10) రాగి వాగు— పెదారికట్లవద్ద యీ వాగుకు కట్టవేసిన సుమారు రు 3000/- ఖర్చు అగును. 75 యకరాలు సాగు అగును.

(11) రెడ్డిచెర్వు పొదిలె మార్కాపురం రోడ్డులో వుంది. దీనికి 50, 60 సం॥ నాడు గండి పడినది, గండి పూడ్చిన నూరు యకరాలు సాగగును. దీనిని గురించి మహజర్లు జమీందారుకు, కలెక్టరుగారికి యిచ్చారు. మైనరు యిర్రిగేషన్ ఓవరుసీరువచ్చి తనిఖీచేసినారు. ఈ గ్రామానికి యీచెర్వు తప్ప వేరే చెర్వులేదు.

యీ చెర్వులన్నిటికి కట్టలు చాలాబాగున్నాయి. యిలాటి కొద్ది రిపేర్లతోనే కొన్నివందల యకరాలు సాగుచేయవచ్చు. రైతులే తమ స్వంతఖర్చులతోటి వీటన్నిటిని రిపేర్లుచేసి జమిందారుకు నీటిపన్ను యిస్తామనియు, రిపేర్లు చేసుకొనుటకు పర్మిషన్ యివ్వమనియూ ఎన్నో సంవత్సరాలనుండి జమిందారును కోరినను వారు పర్మిషను యివ్వలేదు, పైగా రిపేర్లకు పూనుకోలేదు. రైతులే ఓవరుశీర్లనుకూడా తెచ్చుకుంటారు గనుక తాము పర్మిషను ఇప్పించండి. యివిగాక యీ తాలూకాలో ఎన్నోవాగులు వృధాగా గుండ్లకమ్మ, సముద్రంలో కలియుచున్నవి.

(1) జొల్లవాగు ప్రాజెక్టు పొదిలెనుండి మర్రిపూడికిపొయ్యే దారిలో మంగల నరిసముకుంటక్రింద. యీవాగుకు సుమారు 10 వేలు ఖర్చుపెట్టి ప్రాజెక్టు కడితే సుమారు 400, 500 యకరాలు సాగగును కాటూరివారిపాలెం, గుర్లసముద్రం, తెల్లపల్లి వగైరా గ్రామాలరైతులు బాగుపడుదురు. యీవాగు అట్లే ఏటిలోకిపోయి మూసిలో కలియుచున్నది.

(2) పాములపాడు మజరా గొల్లపల్లెకు దాపున ప్రవహించు వాగుకు అడ్డకట్టవేసిన 6, 7 వందలు యకరాలు సాగగును, చెర్వులు లేనటువంటి గొల్లపల్లి, కుంచెపల్లి, పాములపాడు గ్రామాలుల భూములు సాగగును.

(3) పొర్లకొండ ప్రాజెక్టు:— మూసికి కవ్వల వాగు కలియుచోట ఆనకట్టవేసిన దర్శి, పొదిలె తాలూకాల్లో రెండువేల యకరాలవరకు సాగగును. దీన్ని రాజాగారి స్పెషల్ ఇంజనీరుకూడా చూశారు. యిది చాలా పెద్దప్రాజెక్టు.

ఈ మూసిలోనుండి పులికొండ తిప్పకు దిగువన తూర్పున నెల్లూరు తాలూకా చినరావిపాడు గ్రామానికి వక సప్లయి కాల్వ త్రొవ్వేట్టు అక్కడ 7, 8 వందలు యకరాలు సాగైయ్యేట్టు అదే యింజనీరు వ్రాసివున్నారు.

(4) గండ్లోపల్లి— మూసినది యీగ్రామ సమీప కొండల్లోపుట్టును. వెలుదుండలవద్ద రెండు కొండల మధ్యగావస్తుంది. యీగండి చాలాచిన్నది. యీ గండిని పూడ్చిన 7, 8 గ్రామాలు సాగగును.

కంచెలు

అనాదిగా బంజర్లలో వుచితంగా రైతులు పశ్వుల మేపుకునేవారు. రాను రాను నామకహాపుల్లరి ఏర్పాటుచేసి యిప్పుడు భరింపరాని మొత్తాలు వసూలుచేస్తున్నారు. యీ అనాదీనకంచలు రాను రాను సాగై కొన్నిచోట్ల గువ్వకూర్చోనుకూడా చోటులేకుండా వుంది. పొదిలె పెద్దచెర్వు, చిన్నచెర్వు కంచెలు సుమారు 6, 6 వందల యకరాలు విస్తీర్ణం, యీభూమంతా నీటిముంపె. దీనికికూడా రు 100 యిజారా. చుట్టువట్ల పశ్వులు నీరుత్రాగను వచ్చినవాటనుండి బలవంతంగా పుల్లరి వసూలుచేస్తున్నారు. మేసినందుకుగాకుండా నీరుత్రాగినందుకే పుల్లరి. కంబాలపాటి కంచెమొత్తం యక 500 సాగే. రామాయణకండ్రిక కంచెలంతాసాగే. పోలవరప్పల్లె కంచె కొంత పట్టాకిచ్చారు. మిగతా పుత్తరశివాయిక్రింద సాగు. కాని ఆచెర్వులో నీరుత్రాగినందుకే రు 230 వసూలుచేస్తున్నారు. మాదాలవారిపాలెం కంచెలంతా సాగే. పొదిలె కాటితోపు 1100 యకరాలకు 900 యకరాలుసాగు. యిలాటివెన్నో వున్నాయి. బంజర్లు సాగై పశ్వుల నిల్చుటకు చోటులేకున్నా పుల్లరి యేడాదికేడాది పెంచారు. అందులో యీసంవత్సరము 80 హెచ్చింపు. రైతులెవరూ పూనుకోకపోయ్యే రాజాగారి ఆశ్రితులు గ్రామాదుల అమాయక రైతాంగాన్ని తమగుప్పిళ్ళలో వుంచుకోతలంచి దౌర్జన్యంగా ఎంతమొత్తాలైనా వసూలు చేస్తున్నారు. వీరికి వుద్యోగుల మద్దతు వున్నందున రైతాంగం భయపడుచున్నారు.

యిదివరలో ఎప్పుడుకూడా మేకలకు ప్రత్యేకంగా పుల్లరి వసూలుచేయలేదు. కాని యీ సంవత్సరము రాజాగారే నేరుగా మేక 1-కి ప్రతికంచెలో 0-8-0 వంతున వసూలు చేస్తున్నారు. యిది అక్రమము. మేకలు మేయుటకు ఆకు అలం, చెట్లు చేమలులేని సాధారణ బంజర్లలోనివాటికికూడా యిదే అన్యాయం చారు. పొదిలె పెద్దచెర్వు కంచెనీటి ముంపే. తక్కిన పూర్తిగా సాగైన కంచెల్లో కూడా యీ మేకల పుల్లరి వసూలుచేస్తున్నారు. యివ్వ నిరాకరించితే అడ్డగింపుల కేసులు పెడితారు.

కట్టె-కంప

కట్టె, కంపకు రేట్లు మితిమీరి పెంచారు. పూర్వం బండి వెలుగుడు కట్టెలు 0.8.0, కంప బండి 0-1-6 వుండేది. యిప్పుడు సామాన్యమైన కంప కట్టెలకే 2.4.0 చేశారు. పైగా లంచాలు. యివన్నీవుండబట్టే పొదిలెలో కట్టెలబండి పదిరూపాయలకుపైగా అమ్ముచున్నారు.

యిదివరలో వీటన్నిటిపై వెంకటగిరితాలూకాలో 1931 లో తీవ్ర సంచలనంజరిగింది అప్పుడు జిల్లా మేజస్ట్రీటు మాస్టర్మన్ I. C. S. గారు 1932 రాజీచేస్తూ యే గ్రామకంచె పెంచకుండా ఆ గ్రామస్థులకే యివ్వాలని, మేకలు వగైరాలకు 0-2-0 వసూలుచేయాలని కట్టెలబండి 0-5-0 లని నిర్ణయించారు. కాని జమీందారుగారి యీ చర్య ఆ అవార్డుకువ్యతిరేకం. జమీందారుకు యిలా రేట్లుపెంచుటకుగాని, మేకలకు ప్రత్యేకంగా పుల్లరి వసూలు చేయుటకుగాని అధికారంలేదు.

వ్యవసాయ పనిముట్లు

రెండుమూడు సంవత్సరాలనుండి బొత్తిగా సప్లయిలేదు. ఎక్కడో కనిగిరిలో డెమానిస్ట్రేటరువున్నందున రైతులంతదూరం పోలేకున్నారు. పోయినవారికి అసలు సప్లయిలేదు. రాళ్లభూములు కాబట్టి ఈ పనిముట్లు చాలా అవసరం. అసలు కొన్నిచోట్ల వ్యవసాయపనులే మునిగాయి. తక్షణం యీ తాలూకాకు కోటా నిర్ణయించి స్థానిక కో ఆపరేటివు సంస్థలద్వారా సప్లయి చేయించండి.

కిరోసిన్

యిప్పటికోటా చాలదు. కొన్ని గ్రామాలకు తెల్లనూనె సప్లయేలేదు. యిది అన్యాయం వర్షాకాలంలో పంటలు నూర్పిడి, కోతలకాలంలో రైతులకు లాంతర్లు అవసరంగాన ప్రతిగ్రామానికి తెల్లనూనె యిప్పిస్తూ కోటా 100 టిన్నులు జాస్తిచేయండి.

రైతులు మీ రాకకొరకెంతో ఎదురుచూస్తున్నారు. పైనమూదువరచిన తెగిన చెర్వులు రిపేరుచేసుకొనుటకు పర్మిషనివ్వండి. తక్కినవాటిని ప్రభుత్వమే ఎస్టిమేటుచేయించి మీరే రిపేర్లు చేయించండి. లేక యీ బాధ్యత జమీందారుపై పెడితే వారు అనవసర కాలహరణంచేస్తారు. పైనుండి క్రిందికి కాగితాలు మారకంలోనే సంవత్సరాలు గడుపుతారు. యీలాటి అడ్డంకులు తొలగించి అత్యధిక ఆహార పంటలకు దోహదమిచ్చి యీతాలూకా రైతాంగాన్ని కాపాడుటకు యిది చేయండి.

★ నెల్లూరుజిల్లా కలెక్టరుగారికి మహానందిగారిచ్చిన మెమోరాండం పూర్తిపాఠం.

డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

నర్విట
NERVITA
నిరాశాపరులకు ఆశాజ్యోతి:
15,000 మందికిపైగా వుపయోగించి మెచ్చుకొనిన ఔషధరాజము నర్విట.
ఏవిధముచేతనైనను నరముల పటుత్వమును పోగొట్టుకొనినవారు, శుక్లనష్టము, కాళ్లతీత, గుండెదడ, అగ్నిమాంద్యం వీటిచే బాధపడువారికి వెంటనే గుణమిచ్చును. ఎంత పేరైన శుక్లమునైనను గట్టిపరచి సతీపతుల కానందమిచ్చును
వెల 40 దినములకు రు 5—0—0
20 దినములకు రు 2—12—0
బంగారంచేరిన నర్విట:-
40 దినములకు రు. 15—0—0.
20 దినములకు రు 8—0—0.
నర్విట పైపూత తైలం పెద్దబుడ్డి రు 10—0—0
చిన్నది రు 5—8—0. వి. పి. ఛార్జీ ప్రత్యేకం.
వుత్తరములు రహస్యంగా వుంచబడును.
టాన్‌సినాల్ లేబరేటరీ
53 గోవిందప్పనాయకన్‌పేట, మద్రాసు.

ఈశ్వర్యన్న
రత్నపురుష లేహ్యం
బలము, యౌవనముకు
(అన్నిషాపులలోను)
స్టాకిస్టులు:
సి. సుబ్బారావు & సన్సు, రవి ఫార్మసీ, కె. యస్. రావు & సన్సు, శ్రీ వెంకటేశ & కో. అయ్యన్ ఫార్మసి. నెల్లూరు.

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బారనుండి మీకు విముక్తులచేస్తుంది. పస్తులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

యుద్ధానంతర భారత ప్రాథమిక విద్య

పెళ్లకూరు గోపాలకృష్ణారెడ్డి.
యం. ఏ. యల్. యల్. బి. (విద్యార్థి.)

నేడు ప్రపంచమునందలి నాగరకములైన దేశములన్నిటిలోను యుద్ధానంతర నిర్మాణ కార్యములనుగూర్చి ముచ్చటించుట పరిపాటియైనది. విద్యాధురంధరులనే గాక రాజకార్య దక్షులను నైతము ఆకర్షించుచున్న సమస్యలలో యుద్ధానంతర ప్రాథమిక విద్యావిధానము ప్రథమగణ్యము.

విద్యా ప్రాముఖ్యత నుగ్గడించుటకు ప్రత్యేకమైన చర్చ అనవసరము. "విద్యావిహీనఃపశుః"అన్న కవి వాక్కు ఎంతేని సత్యము. విద్యాగంధము లేనివాడు మానవమాత్రుడేమోగాని మానవుడు మాత్రముగాదని నాతలంపు. దేహయాత్రకు ఆహారమువలెనే వ్యక్తియొక్క నిరాటంకపు అభివృద్ధికి విద్యయు ముఖ్యము. సుప్రసిద్ధ శాస్త్రజ్ఞుడైన సర్. సి. వి. రామన్ విద్యావంతులకు బోధయొనర్చుచు "ఒక దేశముయొక్క భాగ్యము ఆదేశమునందలి ఖజానాలలోగాని, బ్యాంకులలోగాని మూల్గుచున్న ధనముగాక మరి ఆదేశమునందలి స్త్రీపురుషులయు పిల్లలయు మానసిక దేహసంపదయనియు, ఒక దేశముయొక్క ముఖ్య పరిశ్రమయేదని ప్రశ్నించిరేని జ్ఞానోత్పత్తిని జేసి మారుమూలలకు వ్యాపింపజేయుటని చెప్పుటకు వెనుదీయను అని విశదీకరించియున్నారు. ఏవ్యక్తికిగాని సంస్థకుగాని మానసిక దేహసంపదలతో తులదూగు యువకుల నుద్ధరించుటకంటె గొప్ప కార్యమొకటిలేదు. జ్ఞానసంపద తక్కటి సంపదలకంటె మిన్న. దీనికొరకే జీవితమునంతటిని ధారబోసిన మహనీయులు పెక్కురుగలరు. రాజాధిరాజుల పేరుప్రతిష్ఠలు క్రుంకిన యావలగూడ విద్యావంతుల ప్రతిభ మిన్నుముట్టునను జన ప్రవాదము మనకు పరిచయమే కదా?

ప్రాథమిక విద్యవల్ల ప్రభుత్వ కర్తవ్యమును గుర్తించుటకు మునుపు దాని పుట్టుపూర్వోత్తరములను సింహావలోకనము చేయుట సమంజసము. భారతదేశము అన్నికాలములందును అనంతముగ విద్యాసంపత్తితో తులదూగుటచే యుద్ధవీరులు, పరిపాలనాదక్షులకంటె విద్యావంతులను మిన్నగా గణించినది. మహమ్మదీయ యుగమునందు గూడ మతమునకు విద్యకు సంబంధముండుటచే విద్య పొట్టకూటి సంపాదన కుపకరింపకదరి గురుశిష్యులు నైతము విద్యను మానసిక సంపదను, పురజనత్వమునకు శిక్షణగాగమనించిరి. ప్రభుత్వ పదవులనుబొందుటకు పరీక్షలలో ఉత్తీర్ణులై పట్టభద్రులు పడయవలెననెడి తలంపు ప్రజలకులేదు. నేడు నాగరక దేశములన్నిటిలో ప్రభుత్వాధీనమునకు గురియై ప్రభుత్వ ధనముచే కొనసాగుచున్న విద్యావిధానము ఆకాలమున కానరాదు. ఆకాలమున విద్యావ్యాపకము సామాన్యజనులమీదను, ధనవంతులమీదను, కొంతవరకు రాజపోషణమీదను ఆధారపడి యుండినది. ప్రాచీన మధ్యయుగములందు సరియైన మార్గమున నడుపబడుటచే ఎంతవరకు ప్రాథమిక విద్యావ్యాప్తికి సౌకర్యముండినదో లెక్కించి చెప్పుటకు వీలులేదు. హిందూ యుగమునందును, మహమ్మదీయ యుగమునందును మనదేశములో పెక్కు పాఠశాలలుండినవిషయము మనకు తెలియనిదిగాదు. ఈస్టిండియా వర్తకసంఘము (East India company) తూర్పున ఉదయించునప్పటికి దేశము విద్యాంధకారముతో నిండియుండినదని ఒకరి యభిప్రాయము. కాని లీట్నర్ హార్డీలు(Dr Letnerard keir Hardie) అప్పటికే మనదేశములో చాలా పాఠశాలలుండినట్లును, నేటికంటె అప్పుడు పెక్కు విద్యావంతులుండినట్లును నిరూపించియున్నారు. కీర్ హార్డి (Ker Hardie) ఆంగ్లేయులు భారతమునకు రాకమునుపే ఒక్క వంగదేశములోనే 80,000 పాఠశాలలుండినట్లును, 400 ప్రజలకు ఒక్కొక్క పాఠశాల యుండినట్లును, అనేక గ్రామములలో అనేకులకు వ్రాయ జదువను వచ్చియుండినట్లును వక్కాణించియున్నారు. ఆంగ్లేయులు భారతమును దర్శించకమునుపు దేశములో విద్యావ్యాపనము శూన్యమనుటకు నేను సాహసించను. కాని ఈస్టిండియాకంపెనీ కాలములో డైరెక్టరులు తమలాభములనుమాత్రమే శ్రద్ధతో గమనించుచుండిరిగాన ప్రాథమిక విషయమును కలపెట్టిన పాపమునకులోనైరి. ఆకాలముననే ఛార్లసుగ్రాంటు, విల్బర్ ఫోర్సు అను మహనీయులు భారతదేశములో విద్యావ్యాప్తి అత్యంతవసరమని భక్తిప్రకటించి స్మరణీయులైరి. కాని "అంధునకు వెన్నెల కొరయగునే" యనునట్లు కంపెనీ డైరెక్టరులు విల్బర్ ఫోర్సు 1792 లో పార్లమెంటులో బెట్టినబిల్లునకు ఎదురైరి. కాలానుసారముగ ప్రజల ఒత్తిడిచే బుద్ధిమాంద్యము తొలగిన కొలది రాజులు విద్య ప్రభుత్వముయొక్క గణ్యమైన బాధ్యతయని గుర్తెరింగిరి.

1813 లో మొట్టమొదటిపర్యాయము విద్యావ్యాప్తికిగా ఒకలక్షరూపాయలను బడ్జటులో ప్రత్యేకించిరిగాని పదిసంవత్సరములవరకు దానిని వెచ్చించక వదిలపరచిరి. 1824 మొదలు సంవత్సరమునకు రెండుమూడులక్షలవరకు దొరతనమువారు వెచ్చించిరిగాని భారతప్రజల విద్యావ్యాప్తికి ఏమాత్రము చాలినదికాదు. 1854 లో చేసిన ఎడ్యుకేషనల్ డిస్పాచ్ (The Educational Dispatch) ప్రకారము ప్రభుత్వసాయముచేతనే ప్రాథమిక విద్యావ్యాప్తి జరుగవలసినట్లును, ప్రైవేటు పాఠశాలలకు గ్రాంటులనిచ్చి ప్రోత్సహింపవలసినదిగను తీర్మానములు చేయబడినవిగాని చాలినంత ధనసహాయము లేకపోవుట వాటికి దాటరాని కంటకమైనది. ఆసమయమునందే ప్రభుత్వము మన్ననలకుబడిగల నాయకులలో నొకడైన సర్. సయ్యద్ అహమెద్‌ఖాను విద్యావిషయములో "ఫిల్ట్రేషన్ సిద్ధాంతము" (Filtration Theory) నకు దోహదమిచ్చిరి. దీనిప్రకారము కొలది ఉన్నతవిద్యావ్యాప్తి, అగ్రకులజులయందుజరిగిన, యావలవారు సామాన్యజనుల విద్యావ్యాప్తికి పాటుబడుదురని యభిప్రాయము. కాని యీసిద్ధాంతము అజ్ఞానగాఢమునలో మునుకవేయుచున్న భారతములో వేళ్లు పాతుకొనలేకపోయినది.

1882 లో హంటర్ కమీషన్ విద్యావిధానమును పరిశీలించి ప్రాథమికవిద్యయొక్క ఆగత్యమునుగూర్చి ముప్పదియారు సలహాలనిచ్చినది. వాటిలో కొన్ని ఊహాతీతములు. కాని అవి భారతదేశమునకంతటికి అవశ్యకమైన ప్రాథమికవిద్యను గుర్తెరుంగక దూరదృష్టిలేనివిషయములకు తావుగల్గించినది. మునుపటికంటె ఎక్కుడుగ ప్రాథమికవిద్యవిషయమై ప్రభుత్వము తగునైనచర్య గైకొనవలసియున్నదనుమాటనను గావించియుండుట ముదావహము, మునిసిపాలిటీలు జిల్లాబోర్డులు పాఠశాలలను నేర్పరచవలసినదిగకోరి ప్రాథమిక విద్యకగు వ్యయము ఆనిధులనుండి వెలవుచేయవలసినదిగ ఏర్పాటుగావించెను. కాని యీసూచనలు కార్యరూపమును బొందకపోవుటచే 19 వ శతాబ్దములో హిందూదేశము విద్యాంధకారములో మునిగియేయుండినదనుటకు సంశయములేదు. 20 వ శతాబ్దములో ప్రపంచమునందంతట విద్యావ్యాప్తి అతిందిముగనుండ మనదేశములో మాత్రము తాబేలునడకతోడనే కొనసాగినదనవచ్చును. (సశేషము.)

"ప్రజాశక్తి" ప్రలాపాలు

—///—

"ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు వ్యతిరేకులసభ "అనే శీర్షికతో ప్రజాశక్తిలో "ప్రత్యేకవిలేఖరి" పేరుతో నొక వ్యాసము ప్రచురింపబడినది. ఆవ్యాసమంతా వ్యక్తిదూషణ పరంపరలతో నిండి వికృతీకృతమై యున్నది. ఆచార్యరంగాజీ. శ్రీ రాజేశ్వరరావుగార్లను ప్రధానంగా పేర్కొని వారిని అసభ్యములైన నిందా పరంపరలకు లోనుచేసినాడా వ్యాసకర్త. విజ్ఞానంలోను. దేశసేవలోను. రాజకీయ దురంధరత్వంలోను. నిర్మాణశేముషిలోను. అరముగ్గిపండిన ఆ జ్ఞానవయోవృద్ధుల నిర్భీతిని నోరార దూషించాడీ "ప్రత్యేకవిలేఖరి."

ఇతనిధోరణిచూస్తే నాకొక పద్యభాగం జ్ఞాపకం వస్తోంది. దుర్జనులనుగూర్చివ్రాస్తూ ఒకానొకకవి యిలాఅన్నారు. "పరదోషేక్షణ దివ్యచక్షు రితర ప్రజ్ఞాప్రశంసా సిరంతః మౌనవ్రతుల స్వకీర్తనమహాధ్యాన క్రియాసైపుణుల్" ఈ పద్యభాగ మితనికి బాగా అన్వయిస్తుంది. దేశాభ్యుదయానికీ, భారతజాతి వికాసానికీ కుఠారధారనుబోసిన తనపార్టీ రాజకీయాలయెడల ప్రజాపీకంలో అసహ్యం, ఏవగింపు నిత్యం ప్రవర్ధమానమవుతున్న సంగతి ఇతడింకను గుర్తించినట్లు కనబడుటలేదు. విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, మహిళా ప్రతినిధులొక్కుమ్మడి తనపార్టీపై తిరుగుబాటు లేవదీసినవని యీతడింకను గ్రహించలేదు.

బందరుసభలో నామిత్రులు శ్రీ లూవతి కోటీశ్వరరావుగారు నన్నేదో ప్రశంసించినందుకి "ప్రత్యేక విలేఖరి"కి కడుపుమంటగానున్నదా? "ఆ యభాగ్యునికి యీ దౌర్భాగ్యుడి సర్టిఫికెట్టా" అని ఈ వ్యాసకర్త బనాయించారు. నన్నొక అభాగ్యునిగాను, కోటీశ్వరరావుగారిని దౌర్భాగ్యునిగాను వర్ణించిన ఈవిలేఖరి కిప్పటికైనా మనశ్శాంతి కల్గిందా? ఈ విలేఖరి యీసందర్భంలో ఒకవిషయం జ్ఞాపకంపెట్టుకోవాలి. నేను నామిత్రులుకలిసి పనిచేసే జాతీయసంస్థ(Indian National Congress) పరస్పర ప్రశంసలకేర్పడినసంస్థ (Natnal acuication Pociely)గాదు ఈవిలేఖరికి అభిమానపాత్రమైన రాజకీయ కక్షియొక్క స్వరూపస్వభావాలను ఇతరులలో చూడటం చాలా అన్యాయం! దారుణం. ఆంధ్రరాష్ట్ర జాతీయ రచనామండలిని "జోకీసంస్థగా" ఈ విలేఖరే వర్ణించాడు. ఈ "ప్రత్యేకవిలేఖరి" వ్రాసిన శబ్దజాలంకూడా "ప్రత్యేకంగా" వున్నది. బహుశా అదంతా "అభ్యుదయ పదజాలం" అయివుంటుంది. ఉన్మాదావేశముల నీరీతిగా "అచ్చులో" ప్రదర్శించడం "హాయియన నల్లపిచ్చాయి అభినయించే, సీయనంగను పౌశలేమ చేయుద్రిప్పె" అన్న పద్యభాగానికి యీ విలేఖరిగురిచేస్తున్నారు.

మైనేని రామకోటయ్య.

---

1. సిద్ధమకరధ్వజ మాత్రలు:– బలహీనత, క్షయ మొ॥ వానికి 40 మా. రు. 15-0-0
2. వసంతకుసుమాకరం మాత్రలు:– మధుమేహము, అతిమూత్రము మొ॥ వానికి 60 మా. రూ. 15-0-0.
3. ఆనందసుధ:– సమస్తవ్యాధులకు 8 ఔ॥ రు. 3-0-0.
4. పూర్ణచంద్రోదయం మాత్రలు:– బలహీనతకు వీర్యవృద్ధికి 40 మా రు 10-0-0.
5. స్త్రీసుధ:–స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా. రు. 4-0-0,
6. ఆరోగ్యసుధ:– సమస్తమేహవ్యాధులకు 60 మా. రు. 4-0-0.
మావద్ద యింకను 250 రకముల మందులు మా గ్రంథములును ఎల్లప్పుడును సిద్ధముగా వుండును. డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి. (M.S.M.By.)



కామినియా నూనె (రిజిస్టర్డు)

శిరోజములకు, మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.

♣

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిస్టర్డు)

ఆకర్షనీయమును ప్రజానురంజకము నగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందము నొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన అత్యుత్తమమైన సబ్బులు.

సోల్ ఏజంట్లు: ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి, 2.

నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన యం. కె. కోరాగారి
దంతములు కట్టు ఆసుపత్రి.

కృత్రిమదంతములు ఒక్కొక్కటిగాగాని, పూర్తిసెట్టుగాగాని కట్టబడును.
పండ్లు కట్టుట మేగాక, దంత - చిగుళ్ళ చికిత్సగూడ చేయబడును. చెడినపండ్లు బాధలేకనే సునాయాసముగా తీసివేయబడును.

డా॥ యం. కె. కోరా, ట్రంకురోడ్డు, నెల్లూరు.

కథానిక :

అమృత దానము

అనువాదం: శ్రీ కాట్రగడ్డ గోపాలకృష్ణయ్య

వారు దీనస్వరముతో. అమ్మా కొంచెము కొంచెము అన్నముపెట్టు. తన పిల్లవాని దీనారవము విని కాదంబరి మనస్సు కరగిపోయినది. ఉట్టిమీద యున్న అన్నముతీసి పిల్లవానికి పెట్టవలయునను కొనెను. కాని పిల్లవానికి జ్వరము ఎక్కువయుండెను ఇప్పుడు అన్నము విషమువలె పనిచేయును. అని ఆలోచించుకొని గుండె బిగపట్టుకొనెను. పిల్లవాడు మరల 'అమ్మా ప్రాణములు పోవుచున్నవి అన్నము పెట్టెదవా లేక చంపివేసెదవా?' కాదంబరివిట్టూర్పు విడిచి. 'నాయనా అట్లువలుకకుము అన్నము పెట్టెదను'

అనిలుని శిథిలముచే దగ్ధమైన నేత్రాలలో ఆశాజ్యోతి మిణుకుమనెను. "అమ్మా అయితే యింత ఆలస్యమెందులకు"? అనిలునకు జ్వరము, ఆకలి రెండునుయున్నవి. బహుశా పొట్టలోనికి ఏకొంచెమయిన పోవుటచే ఆరోగ్యము కుదురుపడునేమో యని విచారముకలదు కాదంబరికి. ఇదేవిధముగా ఆకలితోయుండుచో........ కాదు కాదు కాదు ఆమె నిశ్చయపరాయణగయుండలేదు. పిల్లవానికి తప్పక గుటక వేయించను. పాలు త్రాగవచ్చును. టీ త్రాగవచ్చును పండ్లు తినవచ్చును. కాని ఇవి యెక్కడనుండి వచ్చును? ఆమె బీదరాలు. భోజనము లభించుటయే దుర్లభమయినపుడు పాలు. పండ్లను టీయును ఎవరు కొనిపెట్టు? అనిలునికి నిన్నవండిన అన్నము పెట్టవలసినదేనా? కాదు. అట్లు చేయుచో ఆ రత్నము చెయ్యి జారిపోవును. పాలు, టీ పండ్లు ధనికులవి, గర్భదరిద్రులయినవారికి యివి ప్రాప్తించునా? కాదంబరి హృదయము పరిపరి విధముల వాపోయుచుండెను. తన జీవితములో బీదరికమునకు దుఃఖపడిన ప్రథమ దినమిది.

అనిలుడు మరలకేకవేసి. అమ్మా ఏమిచేయుచున్నావు? అన్నములేకపోయినచో కొంచెము మంచి నీరైనా త్రాగించరాదా?

కాదంబరి విచారధార తెగిపోయినది. లేచి మంచినీళ్లు త్రాగించుచు- నాయనా! నేను మీ నాన్నగారి కొరకు నిరీక్షించుచున్నాను. ఎప్పటికివచ్చెదరో తెలియదు, అప్పటివరకు ఆకలితో ఎట్లు యుండగలవు? నేనివెళ్లి యెక్కడనుండినైనా పాలు తెచ్చెదను. త్వరగవచ్చెదను. నీవు పరుండియుండుము—అనిచెప్పి అనిలుని నుండి జవాబు పొందకుండనే కాదంబరి గ్లాసు తీసుకొని బయటకు వెళ్లిపోయినది. రోడ్డుమీదకువచ్చి- ఎక్కడకువెళ్లవలయును? చారుమతి యింటికివెళ్లవలయును. ఆమె ధనికురాలు. గేదెలున్నవి. ఆవులున్నవి. పాలకు కొదువలేదు. ఆమెకు నామీద చాలప్రేమ. నాకు గిద్దెడు పాలుపోయుట ఏమంతకష్టము? పిల్లవానికది అమృతము. వానికి కొంచెము పాలు జీవన ప్రదానము చేయకలుగును. వారి యింట్లో యున్నపాలు కుడితితొట్టిలో పోయుదురు. కానినేను ఆపాలకే.... స్నేహార్ద్రహృదయ నన్ను సోదరివలె భావించును చాల మంచిది. గొప్పవారిమనస్సు గొప్పగనేయుండును. పాలకొరకు యింతవరకు ఆమెదగ్గరకుపోకుండ యుండుట కడుశోచనీయము. ఇప్పటనుండి పాలుతెచ్చి పోసియున్నచో అనిలుడు యింత గిలగిల కొట్టుకొను చుండెడువాడుకాడు. అనిలుడు జబ్బుగయున్నవాడని తెలియుచో ఆమె హృదయమెంతనో పరితపించునుగదా.

కాదంబరి పాదములు గబగబ చారుమతియింటికి ప్రయాణమయినవి. ద్వారముదగ్గరకువచ్చి నిలబడినది. కాదంబరికి లోపలికివెళ్లి పాలనడుగ సాహసములేకపోయినది. వెళ్లటకుమాత్రము వెళ్లినది కాని సాహసమెక్కడిది? పాపము నేటివరకు ఎవరిదగ్గరకునువెళ్లి చేదాచిన రోజులులేవు అత్మగౌరవము కాళ్లకు బేడీలువేసినది. కాని రెండవక్షణమున అనిలుని మ్లానహీన దీనవదనము విచారపథములో నిలిచినది. ఆమెగుండెను పదిలపరచుకొని తలుపులు తెరచి లోపలికివెళ్లినది. కాదంబరిని చారుమతిచూచి- అహో చాలదినముల తరువాత కనుపించుచున్నావు అక్కయ్యా, అన్నది.

కాదంబరి గ్లాసుచేతిని జాగ్రత్తగ కొంగులో దాచి పెట్టుకొని ముఖముమీదకు బలవంతముగ నవ్వు తెచ్చుకొని. ఏమిచేయుదును? సమయము దొరకుటలేదు.

కొంచెము సేపటివరకు ఆమాటలు ఈమాటలు చెప్పి తరువాత తన వ్యవిషయము మొదలు పెట్టవలయునను కొనెను కాదంబరి. చారుమతి- 'ఏమిటి ఆలోచించుచున్నావు' కాదంబరి- 'ఏమియులేదు. వెళ్లివచ్చెదను. అనిలుడు జబ్బుగాయున్నాడు ఎక్కడ నుండినైనను పాలను తీసుకొనిరావలయును'

చారుమతి నౌకరుద్వారా పాలుతెప్పించి పోయు ననుకొనెను కాదంబరి. కాని ఆవిధముగ జరుగలేదు. కొంచెముసేపటికి చారుమతి. తమలపాకులు వేసుకొనెదవా? అనెను. కాదంబరి మనస్సు అనిలునిమీద లగ్నమయియున్నది. నోరుతెరచి- అక్కయ్యా. కొంచెము పాలుపోయుదువా. ఈసమయమున పాలు తెచ్చువారు ఇంటిలో యెవ్వరునులేరు అనిలుడు నిద్రాసుప్తుడైయున్నాడు అని అనెను.

చారుమతి ప్రేమ కాదంబరి యాచకత్వములో మటుమాయమయ్యెను. కొంచెము సేపు వుండి. అక్కయ్యా. ఇంతకుముందు చెప్పియున్నట్లయితే యింకకొంచెము యుంచుదానను కొంచెముయున్నవి మేము టీ కాచుకొనవలయును—అన్నది. కాదంబరి నిరాశచెందినది. నోటినుండిమాటరాలేదు. దుఃఖముచే వణగిపోయెను. "ఆశాసౌధము కట్టుకొంటిని ఇది మటుమాయమయ్యెను. ఒకపర్యాయము భిక్షుకురాలనయితిని. లాభములేకపోయినది." అని విచారించుచుండెను. ఇంతలో తమలపాకులువచ్చినవి. తమలపాకులు తీసుకొని తన భావములను హత్తుకొనుచు అనిలునిపై వ్యామోహముచే మరెచ్చటికిని వెళ్లక సీదాగా యింటికేవెళ్లెను.

అనిలుని తండ్రి ఇంతవరకును ఇంటికి తిరిగి రాలేదు. అతని నేత్రములు ఆకలివలన, జ్వరము వల్లను మూతలుబడిపోయినవి. కాదంబరి కుమారుని చేతితో నిమురుచు- నాయనా యెట్లున్నది అని అడిగెను.

అనిలుడు కన్నులుతెరువవలయునని ప్రయత్నించుచు క్షీణస్వరముతో పాలు అని అనెను. ఇంతకంటె ఎక్కువ ఏమియు మాట్లాడజాలకపోయెను. స్వరము చాల క్షీణించిపోయినది. ఇటు ఆత్మగౌరవము. అటు బిడ్డజీవితము ఏమిచేయవలయును?

అకస్మాత్తుగ చేతనాశక్తి మేల్కొనెను. ఆమె కొంచెము నీరుతెచ్చి పిల్లవాని గొంతులో పోసినది. రెండవచేతిలో చారుమతి యిచ్చిన తమలపాకులుండెను. ఆ తమలపాకులను బాగుగనూరి రసముతీసి పిల్లవాని నోటిలో పోసెను. పోసి వెళ్ళి బొయ్యి రగిల్చెను. కాని తరువాత కార్యక్రమమేమిటి? మరల వ్యాకులత. కడుపులోనికి ఏమియును వెళ్లకపోవుటచేనే ఈ దుర్పరిస్థితి సంభవించుచున్నది. పిల్లవానిని ఒంటరిగ విడిచిపోవ సాహసములేదు.

ఆ పోసిన తమలపాకులరసము ఇంజెక్షను పని చేసినది. అనిలుడు కన్నులుతెరచి పాలు-అని-అడిగెను.

కాదంబరి హృదయము ఆతురతతో ధక ధక కొట్టుకొనెను. ధైర్యము అవలంబించి మీ నాయనగారు ఇంకను రాలేదు. నీవు పరుండియుండుము. నేను వెళ్ళి యింతఆలస్యమునకేమి కారణమో కనుగొనివచ్చెదను.అనిచెప్పి బయలుదేరెను.

కాదంబరి మరల గ్లాసుతీసుకొని బయలుదేరినది. ఈ పర్యాయము ఉట్టిమీదయున్న నిన్నటి ఎండి రొట్టెలు తీసుకొని బయలుదేరినది. ఎక్కడనైనను మేక కనుపించుచో రొట్టెలుపెట్టి పాలు పితుకుకొనెదను. పిల్లవాని ప్రాణములను రక్షించుటకు ఈ దొంగతనమును చేసెదను.

బయటికి వచ్చినవెంటనే ఆదే ఆలోచన ఈ పర్యాయము ఒక బీదవాని గృహమునకు వెళ్ల నిశ్చయించుకొనెను. ఇంతకు పూర్వము భాగ్యవంతుని కఠోర కర్కశహృదయము చూచినది. ఇప్పుడు దరిద్రుని హృదయపరీక్షకై బయలుదేరినది. కొంత దూరము పోయినతరువాత ఒక హరిజనస్త్రీ తనమేక పాలు పిండుచుండుట కనుపించెను. ఆ హరిజనస్త్రీ చుట్టును ఆమె పిల్లజల్లలు మూగియుండిరి. కాదంబరి చేతిలో గ్లాసుయుండుటచూచి—అమ్మా పాలు కావలయునా? అని అడిగెను. కాదంబరి నిస్సహాయముగ కావలయును, అనిలుడు జబ్బుగాయున్నాడు. ఈ దినమున పాలు యెచ్చటను దొరుకలేదు, అనెను.

హరిజనస్త్రీ. 'ఇటుల చేయకయుండిన మా యింట్లో మేకలు యుండగ మీపిల్లవాడు బాధపడుటా? అంటుకొనుట యిష్టములేకుండినచో మీరేపిండుకొనుడు లేనిచో గ్లాసు నాకిచ్చినచో పిండెదను' కాదంబరి ఆ హరిజనస్త్రీకి గ్లాసు అందిచ్చినది. ఆమె పాలు పిండినది. కాదంబరి ఆమె దయార్ద్రత్వమున కాశ్చర్యపడెను, వీరు నీచులట. ఇది ఎక్కడి అన్యాయము? ఎవరిమనస్సు నీచముగ యుండునో వారు గొప్పవారట. ఎవరిమనస్సు గొప్పదిగయుండునో వారు నీచులట.

ఇంతలో హరిజన పిల్లవాడు: 'అమ్మా నాకు పాలుకావలెను'

హ. స్త్రీ- మనపని తరువాత అనిలు అన్నయ్య జబ్బుగయున్నాడు. పాలు కావలయును. వారి అమ్మ వచ్చినది. నీకు రొట్టె పెట్టెదను.

పిల్ల-అమ్మా మనయింట్లో రొట్టె యెక్కడిది. రాత్రియే తినివేసితిమికాదా!

హ. స్త్రీ:- (కాదంబరి వంక చూచి) అమ్మా పిల్లల మాటలకేమియు మనస్సులోపెట్టుకొనవద్దు, ఎప్పుడు ఏమి పుణ్యముచేసితినో చెప్పజాలను మాయింటికి వచ్చితిరి మా అదృష్టము. మాపంట పండినది.

కాదంబరి స్నేహార్ద్రహృదయయై పిల్లవానిని పట్టుకొని తన కొంగులో దాచియుంచి తెచ్చిన రొట్టెలను బయటకుతీసియిచ్చెను. "మీఅన్నయ్య అనిలుడు జబ్బుగయున్నాడు అందుచేత మీభాగపు పాలను తీసుకొని వెళ్లుచున్నాను" అని రెండు అశ్రువులు రాల్చెను.

హరి. స్త్రీ:- అమ్మా కోపించనిచో ఒక మాట చెప్పెదను.

కాదం:- పర్వాలేదు చెప్పుము.

హరి. స్త్రీ:- అనిలునకు రోజూ బాగుపడేవరకు పాలు తీసికొనివచ్చెద. కాదంబరి నోటనుండి మాట వెడలలేదు. చేతులు హరిజనస్త్రీని కౌగిలలోనికి తీసుకొనినవి. హృదయ హృదయ సమ్మేళనము. కాదంబరి నమస్కరించి పాలనుతీసుకొని అనిలుని దగ్గరకువచ్చెను.

పాలను పొయ్యిమీదపెట్టివచ్చి అనిలుని పిలిచెను. కాని ప్రత్యుత్తరములేదు. నిద్రపోవుచున్నాడనుకొనెను. కాని మనస్సు యింతటితో తృప్తి నొందలేదు, వెళ్లి పిల్లవానిని కదలించెను. శరీరము జడమైనట్లుండెను. రొమ్ముమీద చెయ్యివేసిచూచెను హృదయము చాల నీరసముగా కొట్టుకొనుచుండెను.

కన్నులు మూతలు పడియున్నవి. ఒక్కసారి నాడిచూచినది. కాని నిశ్చేష్టత తొలగలేదు. పాలుతెచ్చి నోటిలో పోసినది. గుటకపడలేదు. బొట్టుబొట్టుగ పోసెను. పొట్టలోనికి పాలుచేరిన కొలదికాలమునకు అనిలుని శ్వాసలో మార్పు కనుపించినది. ఆశాజ్యోతి తలెత్తినది కాదంబరికి. అనిలుని నోటిద్వారామాటలు వెడలెను. అవి కాదంబరికి అమృతవాక్కులు.

ఇంతలో అనిలునితండ్రి వచ్చెను. "అబ్బాయికి యెట్లున్నది" అని అడిగెను.

కాదంబరి—అల్లరిచేయకుము. ఆ హరిజనస్త్రీ దేవతాస్త్రీ. నా అనిలునకు అమృతముపోసినది. దానిని త్రాగి అనిలుడు అమరుడైయున్నాడు.

తండ్రి—ఏ హరిజనస్త్రీ.

కాదం—అదిగో . అదిగో........

అనిలుడు—అమ్మ.

కుమారునికి జ్వరముతగ్గిపోయినట్లు తండ్రి గ్రహించుకొనెను.

డిస్మెరైన్
బహిష్టులో కడుపునొప్పికి అద్భుతమగు మందు వెల 2-8-0. పోస్టేజి వేరు.
మైసూర్ ట్రేడింగ్ కంపెనీ పాలమూరు
అత్తిలిపోస్టు, పశ్చిమగోదావరి జిల్లా.

కమలా కోట్నీస్ – ప్రతిభావారి
శ్రీ సీతారామ జననంలో – కైక.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యా పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.
కుంభకోణము బ్రాంచి : 7, సారంగపాణికోవిల, తూర్పువీధి.
తిరుచినాపల్లి బ్రాంచి : 15, పుగళియాపిళ్లెవీధి, తెప్పకుళం. P. O.
అన్ని మందుల షాపులలోను దొరకును.

పశువులకంచ మాగాణిభూమి కౌలుకు *

సూళ్లూరుపేటడివిజను ఇలాకా కారికాడుగ్రామం తాలూకు 1 అయిటము ఎ. 150.48 లు పశువుల కంచ. 2 అయిటము ఎ. 48.43 మాగాణి సదరు రెండు అయిటములు కౌలుకు ఇవ్వబడును. వివరములు స్వయముగాగాని లేదా పోస్టల్‌ద్వారాగాని కనుగొనవచ్చును.

—పి. యం. వెంకటేశ్వర్లు
ముప్పవరం, పెరిదేపి పోస్టు (వయా) ఒంగోలు

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్స్
ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

మదనమంజరి మాత్రులు
ఆరోగ్యమునకు
సంతోషమునకు
Happy Pair!
మదనమంజరి ఫార్మసీ,
184, [illegible] మదరాసు.

ఏజంట్లు: ఆర్యన్ ఫార్మసీ,
ట్రంకురోడ్డు :: నెల్లూరు.

యోగరత్నాకరము
●
ప్రథమ ద్వితీయ సంపుటములు 13-0-0
(ఖర్చులు ప్రత్యేకము)
అడ్రసు :
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం
దండువారివీధి, : : నెల్లూరు.

ఫీవర్ & స్ప్లీనువ్యాధులన్నీ
గ్యారంటీగా నయముచేసే,
డా॥జగన్నాథశతపథి&సన్సు నౌపడా వారి
టెక్కలి మందులు
వాడుడు వివరములకు
డా॥ శతపథి గవర్నర్‌పేట,
విరేండేల్సుసత్రంఎదురుగా బెజవాడ.

వాణ్యమునకు —
నవ నాగరికతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ మార్టు :
ఎస్‌ప్లనేడ్ ట్రంకురోడ్డు
మదరాస్ : : నెల్లూరు

కృష్ణా లేబొరేటరీ (మద్రాసు) వారి
రత్నపురుషలేహ్యం
యొక్క ప్రసిద్ధికి కారణము ఒక్కసారి వాడిచూచిన మీకే తెలియును అన్ని పట్టణములయందు దొరకును.
ఏజంట్లు:
సుజాతా ఆయుర్వేద అండ్ ఫార్మసీమార్టు,
ఆర్యన్ ఫార్మసీ,
ట్రంకురోడ్డు :: నెల్లూరు.

గాంధి సోషలిస్టా?

బేసిక్ విద్య 2

—వచ్చేవారం - జమీన్‌రైతు.

రంగాగారు ఢిల్లీవెళ్ళారు.

రంగాగారు భారతీదేవి సహితంగా 6 తేది ఢిల్లీ వెళ్ళారు.

కావలి డి. ము. కోర్టులో

నెల్లూరు స్మాలు 956/1941

వాది: అరిగెల రాఘవయ్య

ప్రతివాది: 2, పాలూరు మునుస్వామి

యీక్రింద వివరించిన ఆస్తిని యీకోర్టువారివలన 8-3-45 తేదిన యాలం వేయబడును.

ఆస్తి వివరం,

నెల్లూరు రిజిస్ట్రేషను డిస్ట్రిక్టు యిలాకా అల్లూరు సబురిజిష్టరులో చేరిన పుటుకూరుగ్రామంలో 2 వ పతివాదికి హక్కుగల యిల్లు కాళీస్థలంకు హద్దులు తూ. కొండా వెంకట్రమణారెడ్డి పేరెళ్ల అశ్వర్థంశెట్టి గార్ల హద్దు ద. పాలంకి రామక్రిష్ణయ్య యిల్లు. ప. కానుబోయిన మునెమ్మ యిల్లు. ఉ. రాజవీధి యీ హద్దులలోని 6 అంకణముల రాతికట్టుబడి పూరి యిల్లు 4 అంకణముల స్థలం, తలుపులు ద్వారబంధములు.

డి నారాయణమూర్తి,
వాది ప్లీడరు.

కావలి డి. ము. కోర్టులో

I. A. 612/44. O. S. 148/1942

ఆత్మకూరు వనజాక్షమ్మ .... వాది

1. ఆత్మకూరు యానాదినాయుడు వగైరా—
— ప్రతివాదులు

1. ఆత్మకూరు యానాదినాయుడు 3. ఆ. శేషనాయుడు 4 మెట్ట వెంకటప్పయ్య అనేవారికి—

డిక్రిషెడ్యూలు ఆస్తిని పంపకం జరిగింది వాది సభాగమును వాదికి స్వాధీనపరపించుచూ ఫైనల్ డిక్రీ pass చేయించమని కోరి వాది పిటీషను దాఖలుచేసివున్నందున నోటీసునిమిత్తం తే13-2-45 దికి వాయిదా వేయబడివున్నది. మీకు ఆక్షేపణవున్న యెడల వాయిదారోజు వుదయం 10 గం॥లకు యీ కోర్టుకు హాజరై తెలుపుకోవలెను.

కావలి, 7-1-46. } పనుమర్తి సత్యనారాయణ. వాది వకీలు.

కావలి డి. ము. కోర్టులో

అసలు 230/1944

వాది: పుట్టా వెంకమ్మ, పడుగుపాడు

ప్రతివాది: 2. గోడ మస్తానుగారు పడుగుపాడు

మాలవాడ ప్లాను దాఖలాభూమి విషయమై వాది దావాచేసియున్నది. 2 వ ప్రతివాదికి నోటీసుకు 13-2-45 తేదికి వాయిదా వేశియున్నారు. వాయిదా రోజు 10 గంటలకు అతను హాజరయి ఆక్షేపణలను కోర్టుకు తెలుపుకొననియెడల 2 వ ప్రతివాదిని యక్స్‌పార్టీచేసి డిక్రీ చేయబడును.

యం. వెంకటనారాయణ
వాది ప్లీడరు.

నెల్లూరు డి. ము. కోర్టులో

E. P. 609/44
Os. 42/1940

వాది: రావూరు కోటారెడ్డి

ప్రతివాద్లు: 2. వంది పెంచెలయ్యగారు వగైరా

యీనెంబరున వాది ప్రతివాద్లు తాలూకు స్థిరాస్తిని యాలమునకు తీసుకొనివచ్చినందుకు 2 వ ప్రతివాదిఅయిన వంది పెంచలయ్యగారు అనువారికి Sale Notice కు గాను తే 2-3-1945 దీకి వాయిదా వేయబడియున్నది. సదరు వాయిదాకు 2 వ ప్రతివాదికి యేమయిన ఆక్షేపణయున్నయెడల వగైరా 10 గంటలకు కోర్టుకు హాజరయి తెలుపుకోవలయును అట్లు తెలుపుకొననియెడల 2 వ ప్రతివాది పరోక్షమందు తీర్మానించబడును.

కానరం రామారావు,
వాది అడ్వొకేటు.

* లోకాభి రామాయణం *

(4.వ పేజీ కొరవ)

వచ్చిన మూర్ఖేగాని. వారిలోవచ్చిన మూర్ఖుగాడు, తమ్ము ఈనాడు విమర్శించే వారినందర్నీ పడతిడుతూ పత్రికలలో వ్రాసి ఈకాంగ్రెస్లు ఫెట్టిందులవరె ప్రవర్తిస్తున్నారు. వీరు కమ్యూనిస్టులు గనక వీరిని వెలివేస్తామని ఏ జాతీయవాదీ అనుకోవంలేదు. అట్లనుకుంటే అది సాగేపనికాదు. వీరు మాస్కో మానసపుత్రులు గనక వెలివేదామనీ ఎవరూ అనడంలేదు.

మాస్కోమానసపుత్రులై, వీరినహాయం అత్యంతంగా అపేక్షణీయమైన సమయంలో, జాతీయవాదుల ఆశల నిరాశలచేసి, పైగా వారిని దుమ్మెత్తిపోసి వదకు మాక్స్వెల్ మానసపుత్రులకంటె కూడా హీనంగా వీరు ప్రవర్తించారు గనకనే వీరిని దేశం, సర్వ పక్ష పరివారం ద్వేషిస్తున్నది. దేశద్రోహులను కాక మరెవ్వరిని దేశభక్తులు ద్వేషించగలరు?

వీరి 42 చర్య క్షంతవ్యంకాదు. మెడమీదతేలకాయగల్గిన జాతీయవాది ఎవరూ వీరిని విశ్వసించలేరు.

కలిసి పనిచేయడానికి కాంగ్రెస్‌లో దూరవలసిన పనిలేదు. వీరి పార్టీ బహిరంగంగా ప్రజాపార్టీగా నేడు వ్యవహరిస్తూవుండగా, అందులో శక్తిలేని వారిని, నమ్మకంలేనివారిని చేర్చుకోక వారు మరొకపంక్తిలోవుండి, నమ్మించి గొంతుకోసి, తిరిగి అందులో తమ్ము చేర్చుకోలేదని ఆక్రోశపడడంలో అర్థంలేదు.

వీరితో కలిసి పనిచేసేటందుకు అభ్యంతరంలేదని తోచిననాడు, జాతీయవాదులే వీరిని పచ్చి పిలుస్తారు, ఈలోగానిలువనిచేరంటాలకుపెళ్లి, అక్కడనుంచి శరిమిచేరారని హిమిలి, అసభ్యమైన రచనలతో పత్రికలను నింపడంచేనికి?

లోకం అనవసరంగా కాంగ్రెస్లను ద్వేషించడం లేదని వారు తెలుసుకుని, మాస్కో మానసపీఠిని వదలి, నెహ్రూపంథా నవలంబిస్తే వేరేలవుండవు.

ఈ పంథా వారికి అలవడవలెనంటేనే మొదట కమ్యూనిస్టుపార్టీ రద్దుకావాలె. అమెరికాలో అంతబడా కాపిటలిస్టుదేశానికి అనవసరమైన కమ్యూనిస్టుపార్టీ,కాపిటలిజం ఇంకా బాగామూడని ఈదేశానికి ఎందుకయ్యా? అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ అమెరికా న్యూడీల్‌పార్టీ (ప్రెసిడెంట్ పక్షం) వీరిత్వర్థం అంతం కావింపబడగా, తదనుసారంగా అమెరికా కమ్యూనిస్టుపార్టీ రద్దయిపోగా. జాతీయ కాంగ్రెస్ వీరిత్వర్థం. తమకు నేడు అపూర్వంగా ప్రీతిపాత్రులైన గాంధిమహాత్ముని ప్రీత్యర్థం, భారత కమ్యూనిస్టుపార్టీ రద్దుకారాదా? గాంధిమహాత్ముడు కనీసం ప్రెసిడెంట్ రూజ్వెల్టంత చేయడూ? మన జాతీయ కాంగ్రెసు అమెరికా న్యూడీల్ కాపిటలిస్ట్ బృందమంత చేయదూ?

కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడు పోతుందో, అప్పుడు స్వచ్ఛమైన సోషలిస్టు పంథా మాత్రే కమ్యూనిస్టులకంతా అలవడుతుంది. తప్పనిసరిగా 'రష్యా జాతీయవాదం'బదులు భారతజాతీయవాదమే అలవడుతుంది.

• • •

ప్రపంచంలో అన్నిటికన్నా అందంగావుండే వస్తువులేవి? అన్నాడొక మిత్రుడు,కూడా వున్నవారి సమాధానం: 'పూవులు'! ప్రశ్నించిన మిత్రుడు వెంటనే ఎదురు సమాధానమిచ్చారు.' కాదు బిడ్డలు!'

బిడ్డలనే పూవులంటారు సోవియట్ రష్యాలో, అమెరికాలో బిడ్డల పెంపకం విషయమై అమిత శ్రద్ధవహిస్తారు.

మనమిక్కడ ఏంపెట్టి బిడ్డలను పెంచగలం? గడ్డలే శరణ్యం. గడ్డలుతిని జీర్ణించుకుని, బ్రతికినవారు ధన్యులు. లేనివారు చితాలో కర్పు తేల్చుతూ వుంటారు. ఫులక, చావు బహుమలకని ఇక్కడ.

ఇటీవల పట్నవాసాలలో పాలకరువుఏర్పడేటప్పటికి నగరాలలోని తలిదండ్రులకు కొత్త కంప్లు తెరిచారు. ఇది అదనుగా గైకొని కమలాదేవి బొంబైలో బిడ్డల పెంపకాన్నిగూర్చి మహిళామండలిపక్షాన ప్రచారోద్యమాన్ని ఆరంభించింది. ఇదే సమయంలో ఒక శిశురక్షణకేంద్రంలో అమెరికాలో విజయలక్ష్మి పండిట్ 'బిడ్డలప్రదానిక' అవసరమని చెప్పడం తటస్థించింది,

బిడ్డలను కనడం అంటారు, కాని వాటిని పెంచడం మహాయజ్ఞం. ఇది కేవలం వ్యక్తి లేక ప్రత్యేక కుటుంబపు గొడవే అని భావించరాదు, నేటి బిడ్డలు రేపటి పౌరులు గనక నేటి పౌరులందరికీ వారిపెంపకంలో, శిశుసంరక్షణలో సమష్టిబాధ్యత విశేషంగా వున్నది. ఇందులో కూడా మహిళాసంఘాలు తలదు కుంటే చేయగలపని ఎంతైనావున్నది. ప్రతి మహిళా సంఘ కార్యకర్త శిశురక్షణ వర్తమానసర్వస్వం చేకరించడంలో నిమగ్నం కావలెను. గృహిణులు శిశురక్షణ విజ్ఞానం విద్దుష్టంగా వుండవలెను,

---

మాటలో ఏముందా?

ఏ చందశాసకుడికీ లేని శక్తి భాషకి ఉంది. సంఘానికి పోలీసులు ఎలాంటివారో భాషకి వ్యాకరణం అలాంటిది. ఆస్తి ఉన్నవాళ్ల నేరాలను పోలీసులు కామూపుచేస్తారు. పండితుల దోషాలను ప్రౌఢప్రయోగాలంటుంది వ్యాకరణం. భాషలోకూడా రాజులూ, బానిసలూ ఉన్నారు. ఈనాడు సంఘంలో రావలసిన విప్లవం ముందుగా భాషలో రావాలి. భాషను మార్చడానికి భావాలను మార్చాలి. జీవితపు పోకడలనే మార్చాలి, వీటిలో ఏది ముందు, ఏది వెనుక అని నేనాలోచించను. భాషవల్ల సంఘంవల్ల భావం మారుతుందో, భాషవల్ల సంఘంవల్ల భావంవల్ల భాష మారుతుందో సంఘంవల్ల భావంవల్ల భాషవల్ల సంఘం మారుతుందో అది అనవసరం. నాకు కావలసింది మార్పు.

శ్రీ శ్రీ

—ఢంకా

గ్రాంటు బడిపంతులగోల

—:○:—

గ్రాంటు పాఠశాలోపాధ్యాయుడు
పెద్దమనిషి సంభాషణ.

ఉపా:- ఏమండో బాబూ! గవర్నమెంటు మాకు యిచ్చుగ్రాంటు చాలదు. ఏదో సహాయముచేయండి. మీపిల్లలకు చొక్కబట్టగా పాఠములచెప్పెద.

పెద్దమనిషి:- ఎంతఆశండీమీకు. సర్కారువారు మావద్ద విద్యపన్ను వసూలుచేసి మీకుయిస్తుంటే వాలక మళ్లీ మమ్ము జీతాలుతెమ్మంటారు. చల్లంగా స్కూలులో దిట్టంగాకూర్చొని వాగేవాళ్ళకు మీకెంత ఆశయ్యా.

ఉపా:- ఏమంటి అట్లంటారు. గవర్నమెంటు మాకుయిచ్చే గ్రాంటు కుటుంబపోషణకు బొత్తిగా చాలదు, కాబట్టి మీవంటివారి సహాయములేనిదే స్కూలు నిలవదు.

పెద్దమనిషి:- నీవు జీతమడిగేవతమున మాపిల్లలు నీబడికిరాదుపో, నీమీద స్కూళ్ళ యిన్స్పెక్టరు వారికి రిపోర్టుపెట్టి నిన్నీగ్రామములో లేకుండాచేయుంస్తా, జాగ్రత్త.

ఇటుని నియంతలలో గౌరవములేక, బత్తెము చాలక ఉపాధ్యాయుడు బాధపడగలడా? లేక నోరు వాయిలేని బిడ్డలను సక్రమముగా స్కూలుకురాబట్టి వారికి సక్రమమైన విద్యాబుద్ధులు గఱపగలడా? లేక మూడుమాసములకొకసారి శ్రీ డిప్యూటీ యిన్స్పెక్టర్లయొక్క విజిట్ల రూమ్, దామ్ దాకలకొర్పు యూ య్యాప్రకారం (Wastage) వేస్టేజ్ (Stagnation) స్టాగ్నేషను. బాదకొర్వగలడా? వారికో యేగి యేగి చదకు వారిచ్చు (out) కట్ వారకోర్వగలడా? ఓయబ్బ! నాకొద్దుబాబు! ప్రారంభ అధునిక అభాగ్య ఉపాధ్యాయపదవి. 'ప్రారంభవిద్య గఱపుటకన్న వంద్రమెదవచ్చు' నను ఆర్యసూత్రములేల రబ్బబడెను?

బొర! ఈ అభాగ్య ఆధునిక ప్రారంభ ఉపాధ్యాయులకు దిక్కెవరుగా లెవ్వరు?

వెన్నెలకంటి సుబ్రహ్మణ్యం.

జగత్కథ:

రష్యా చర్చలు - సిరియాగోడు

రష్యాలో, లేక దానికి అతి సమీపంలో (బహుశా నల్లసముద్రంలో ఒక ఓడలో) స్టాలిన్ చర్చిల్ రూజ్‌వెల్టులతో మంతనాలు సాగిస్తున్నారు. రెండవ పర్యాయం స్టాలిన్ అన్నయ్యలిద్దరిని తనవద్దకే రప్పించుకున్నారు.

జర్మనీలో రష్యాకు సర్వం సానుకూలంగా జనరల్ పాన్ పౌలస్ చక్కదిద్దుతున్నారు. స్వతంత్ర జర్మన్ కమిటీ(మాస్కో-మానస)జర్మనీలోని కొన్ని విముక్తప్రాంతాలలో పరిపాలనసాగిస్తున్నది. చర్చిల్ రూజ్‌వెల్టులు చేయవలసిందల్లా, పౌలస్ విధించిన యుద్ధవిరామ షరతుల పత్రంపై సంతకాలుపెట్టి, ఇవతలికి రావడమే.

ఈపౌలస్ మాదర్పేడు. జర్మన్ సైన్యాధిపతి సట్రి మీరువిశ్వసించేది? కొంపమునగదా. పైకి నాజీవ్యతిరేకమనిచెప్పి, లోలోపలమళ్లీదురాక్రమణకు జర్మనీని వాండ్లు సిద్ధంచేయరా? అని వాన్‌సిటార్ట్ విలాపం.

ఎవరీపౌలస్? ఇతడు రష్యారంగంలోకి నాజీసేనలను నడిపించి స్టాలిన్‌గ్రాడ్‌వద్ద రష్యన్లకు చిక్కిపోయినాడు. సైన్యాధిపతులలో ఇతడినిమించినవారు అరుదుగావుంటారట. ఇతడిప్పుడు సోవియట్‌రష్యా పక్షం.

జర్మన్లసంతతినీ రూపుమాపితేనేగాని లోకం బాగుపడదనే పిడివాదానికి అగ్రగణ్యుడైన ఆంగ్లేయుడు వాన్సిటార్టు ప్రభువు. 'జర్మన్లవిషయంలో మనం గమనించవలసిన మొదటి విషయం ఏమిటంటే జర్మన్‌ప్రజలను విశ్వసించరాదు' ఇదీ వాన్సిటార్ట్ సిద్ధాంతం.

'జర్మన్‌ప్రజలనేవారు ఒక నిర్ణీతమైన రాజ్యంలో పౌరులు. ఒకపద్ధతిగల సమాజంలో సభ్యులు. వాండ్లలో దొంగలున్నారు. దొరలున్నారు. శాంతివాదులున్నారు. దౌర్జన్యపరులున్నారు. జర్మన్లను వ్యక్తిగతంగాచూస్తే ఇతర ప్రజలలోవలెనే వారిలోనూ భిన్నాభిప్రాయాలుగల వాండ్లున్నారు', ఇది ఆంగ్లేయులలో సరసులు బుద్ధిమంతులు అయిన దొరోతీ థాంప్సన్ కన్య వంటివారి అభిప్రాయం. చర్చిల్, రూజ్‌వెల్టులకు ఈ రెండు అభిప్రాయములలో ఏది ప్రమాదంగా స్వీకరింతామా అని సమస్యగా వుండెను. స్టాలిన్ పుణ్యమా అని ఆసమస్య పరిష్కారమైపోయింది.

'సంపూర్ణవిజయం' అనే గ్రంథంలో మాజీ నౌకాదళాధిపతి స్టీఫెన్‌కింగ్ హాల్ (సుప్రసిద్ధఆంగ్లరచయిత) ఖైదీలైన శత్రువులకు నచ్చచెప్పి, వారిని తమపక్షం చేసుకుంటే, శత్రురాజ్యాన్ని త్వరగా లొంగదీసుకోవచ్చునని సూచించాడు. ఆంగ్ల, అమెరికా ప్రభుత్వాలకు ఆమాటచెవిదూరనేలేదు. స్టాలిన్ ఆమాటే సరిగా పాటించి, ముందుగా జర్మనీని లొంగదీసుకుంటూ 'కొమ్మెక్కి కూర్చొని రండోయ్ అన్నయ్యల్లారా', అని బ్రిటిష్‌ప్రధానమంత్రిని, అమెరికా ప్రెసిడెంటును పిలిపించుకుని, తన ఇష్టంవచ్చిన షరతులపై వారిచేత యూరోప్ యుద్ధవిరామసంధికి సంతకాలు పెట్టించబోతున్నాడు. (ఈపాటికి ఆ ముచ్చటా తీరిందేమోకూడా!)

పాపం! చర్చిల్ ఏ రష్యానాశనానికై గతయుద్ధానంతరం విశ్వప్రయత్నంచేశాడో, ఈయుద్ధారంభంలో నాజీపక్షంగా రష్యావుండగా ఏరష్యానుకవివిధాల తిట్టిపోశాడో, ఆరష్యాకే అతడు దాసోహంచేస్తున్నాడు.

రేపు గాంధీకిమాత్రం పాదాక్రాంతుడుకాడూ! మనలో సత్తావుంటే, ఎవరికోనమవుతాడు!

పసిఫిక్ సంగతి చర్చకువస్తే, మనసంగతి ప్రస్తావనచేసి స్టాలిన్ మనపక్షాన కొంచెంగట్టిగా ఒకమాట అంటాడని తెలిసిందని ట్రీప్రెస్ విలేఖరి అంటాడు. ఏమంటాడో! క్రిప్స్ ప్రతిపాదనలన్నా కనీసం ఆచరణలో పెట్టరాదా! అని స్టాలిన్ అంటే మేం కాదన్నామా! వాండ్ల కీచులాటలవల్ల గొడవ ఏర్పడిందిగాని లేకుంటే తకరారే లేదే! అని చర్చిల్ సమాధానం చెబితే క్లోస్. అదీ చూదాంగా! ఈనాటోక్యం అద్దమై, ఇంతకంటే గట్టిగానే స్టాలిన్ మాట్లాడితే సంతోషమే.

• • •

లెబనాన్ సమస్య మళ్లీ ఉదయించింది. అక్కడి పెద్దరాజ్యాలలో తన్ను హీనంగా చూస్తారని ఏడ్చే డీగాల్ సిరియాలో, లెబనాన్‌లో చేసే చేష్టలు చూచారా! ఇవి రెండు ఫ్రెంచి ఆధీన రాజ్యాలు. బ్రిటన్ క్రింది ఇండియా మోస్తరుగా యుద్ధసమయంలో మిత్ర రాజ్యాలకు బాగా సహాయపడితే తరువాత సైన్యంపై అధికారం మీకే యిచ్చివేతాం' అని ఫ్రెంచివారన్నారు.

మిత్రమండలి, ముఖ్యంగా బ్రిటన్ దానికి హామీపడింది. అప్పుడు సిరియనులు అల్లరికట్టిపెట్టి, కథ సాఫీగా నడవనిచ్చారు. తీరా, ఇప్పుడు అదంతా జాన్తానై అంటున్నాడు డీగాల్. 'మేము హామీ పడితేనే మీమాట నమ్మి' అని బ్రిటిష్‌వారంటారు. ఇండియా విషయంలో అమెరికాకు ఏర్పడిన సందిగ్ధస్థితే, బ్రిటనుకు సిరియాలో ఏర్పడింది.

సిరియా అరేబియాలో ఒకప్రాంతం. అరబ్బీదేశాలమంత్రులంతా సభచేరి, దీనివిషయమై చర్చలు సాగిస్తారు. మునుపు సిరియా ఆందోళనలోవలెనే తిరిగి ఈజిప్టు శ్రద్ధవహించాలని కోరుతున్నారు.

మర్యాదగా ఫ్రెంచివారుసైన్యాధికారాలను సిరియా లెబనాన్ జాతీయ ప్రభుత్వాలకు అప్పగించిపోతారా సరే వున్నది. లేకపోతే ఫ్రెంచి పెత్తందార్లను సిరియా తోకకోసి సున్నంపెట్టివంపించేమాట రూఢి.

• • •

గ్రీస్‌లో ప్రజాపతికూటం (చర్చిల్ స్వప్నజగత్తులోని ట్రాట్‌స్కీవాదులు) ప్రధానమంత్రిపదం రాజీపడిపోతున్నారని తెలుస్తున్నది.

మహాత్ముడు మార్చిలో ఢిల్లీకి ప్రయాణం కడుతున్నాడు.

స్టేట్‌కౌన్సిల్ ఎన్నికలలో విజయలక్ష్మి కాంగ్రెసునేవరించింది. 3536 వాలీడ్ వోట్లలో 2,073 వోట్లతో తిరుమలరావుగారు నెగ్గారు. కృష్ణయ్యచౌదరికి డిపాజిట్‌దక్కింది. మిగతావారికి ఆదీభద్రి కల్యాణమే.

కాంప్లిమెంటరీలు - ప్రీప్యాసులు చెల్లవండోయ్!

10—2—45 మొదలు శనివారం

శ్రీ

వినాయకసినిమా - నెల్లూరు

"భీష్మ" (తెలుగు)

High Intensity arc Light తో
చూపించబడును

భారతవీరుని పౌరాణికచిత్రం.

గౌరీనాథశాస్త్రి - సి. యస్. ఆర్. - పారుపల్లి
(బదరు) - బలిజేపల్లి - లక్ష్మీరాజ్యము - కృష్ణవేణి
నటించిన మేటిఫిలిం.

శనిరాత్రికి 3 ఆటలు వేయబడును.

మొ. ఆట 7 గం; రెం. ఆ. 10 గం.
3 వ ఆట 12 గం.

తరువాత ఫిలిం:

"నిషాని" (రాగిణి)

తూర్పుబెంగాల్‌పై దాడి

తూర్పుబెంగాల్‌పై 7 తేది ఒకదాడి జరిగింది. ప్రాణనష్టంలేదు. ఆస్తినష్టం స్వల్పం.

• • •

సేవాగ్రాంలో బ్రిజ్ మిలిటరీ పక్కలోవున్నదని. అది కూడదనీ అధికార్లు ఉత్తర్వుచేశారు.

— నోటీసు —

నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. No. 9/45

పిటీషనరు: నెల్లూరు డిస్ట్రిక్టుబోర్డువారు
రెస్పాండెంటు: సన్నపరెడ్డి వెంకమ్మ
యిందువల్ల యావన్మందికి తెలియజేయునదేమనగా-

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కోవూరు గ్రామ కాపురస్తుడు అగు లేటు సన్నపరెడ్డి శేషురెడ్డి 22-11-39 దిన వ్రాయించిన రిజిష్టర్డు వీలునామా ప్రకారం కోవూరు గ్రామంలోని అతను స్థాపించిన ఆయుర్వేద వైద్యశాల ధర్మముగా జరుగుచుండగ అందులకుగాను అతనితాలూకు స్థిరాస్తికి నెల్లూరు డిస్ట్రిక్టుబోర్డు వారిని ట్రస్టీలుగా ఏర్పరచినారనిన్నీ సదరు వీలునామాను అనుసరించి అందులో నమూదైన అతని తాలూకు భూములు వగైరాలను నెల్లూరు డిస్ట్రిక్టు బోర్డువారు స్వాధీనపర్చుకొని వున్నారనిన్నీ, సదరు యస్టేటు స్థిరాస్తి రూపకంగా వుండుటలో వీలునామాలోని ధర్మములను నెరవేర్చుటలో అయువేజ చాలకనున్ను యుతరత్రానున్ను యిబ్బందులు కలుగుచున్నవనిన్నీ సదరు స్థిరాస్తిని యిప్పటి హెచ్చురేటులలో విక్రయించి ద్రవ్యరూపకంచేసి గవర్నమెంటు సెక్యూరిటీలలో డిపాజిటు చేసి అందు మూలకంగా ప్రతిసంవత్సరం రాబడు వడ్డీ మొత్తముతో వీలునామాలోని ధర్మములను జరుపుచుండగోరి అందునుగురించి మద్రాసు గవర్నమెంటువారి అనుమతిని సహా పొందినారనిన్నీ,

యస్టేటుమీద రాబడిన డిక్రీ బాకీలు చెల్లింపగ అందులకు సదరు స్థిరాస్తిలో కొంత వరకు 26—6—44 తేదిన కోవూరు గ్రామంలో బహిరంగముగా యేలంలో విక్రయించివున్నారనిన్నీ, అట్లు విక్రయించినదిగాక మరికొంత స్థిరాస్తి యింకనూ విక్రయించవలసి వున్నదనిన్నీ, అట్లు యిదివరకు విక్రయించిన ఆస్తికి సంబంధించి యేలం ఖాయపర్చుకొనుటకున్ను! నిలువలోవుండు స్థిరాస్తిని బహిరంగయేలంలో విక్రయించుటకున్నూ, తమకు అవసరమైన అనుమతి యివ్వమనికోరి నెల్లూరు జిల్లా కోర్టులో నెల్లూరు డిస్ట్రిక్టుబోర్డువారు పై నంబరున పిటీషను దాఖలు చేసుకున్నందున్ను సదరు పిటీషను తే 1—3—45 దిక్కి వాయిదా వేయబడివున్నది. గన్కు యిందునుగురించి యెవరైననూ యేమైననూ కోర్టువార్కి తెల్పుకోదల్చియుండిన తే 1—3—45 ది ఉదయం 11 ఘంటలక్కు నెల్లూరు జిల్లాకోర్టువారి యెదుట హాజరై తెల్పుకోవలసినది.

టి. వి. శివరామయ్య బి. ఏ. బి. ఎల్.
పిటీషనరు-వకీలు.

నెల్లూరుజిల్లా జడ్జికోర్టులో

O. S. 35/44.

చుండూరు నరసింహస్వామి (representing the general body of reversioners of late Grandhi Sanjeevi Chetty) —వాది.

1. గ్రంధి వెంకమ్మ పురఫ్ సుబ్బరత్నమ్మ.
2. వాయుగండ్ల సుబ్రహ్మణ్యం — ప్రతివాదులు

చుండూరు నరసింహస్వామి తన లేటు గ్రంధి సంజీవిశెట్టికి సన్నిహిత వారసు లనిన్నీ 1 వ ప్రతివాది 2 వ ప్రతివాదిపేర 9.8.43 వారు చేసిన సెటిల్‌మెంటు వారసులను బాధింపదని డిక్లరేషను దావా తెచ్చి సదరుదావా తాను అందరు వారసుల representative గా దాఖల్ చేయుటకు పర్మిషను పొందినారు. ఎవరైనను తాను లేటు గ్రంధి సంజీవిశెట్టి వారసులమని తెల్పుకొనువారు పైదావాలో ప్రతివాదులుగా చేరవచ్చును. దావా 15-2-45 నాటికి వాయిదా వేయబడియున్నది.

స్టోన్‌హౌసుపేట, } మల్లవరపు సీతాపతిరావు,
నెల్లూరు, 7-2-45. } వాది ప్లీడరు.

మీరు ఇంకను ఉబ్బసమున్నయెడల "శీఘ్రంగా నయమగును" "తప్పక తగ్గించును"అనేకమాయ మందుల ప్రకటనలవలన ఏల మోసపోయెదరు?

"శ్వాస-హరి"నే ఉబ్బస నివారణకు డాక్టర్లు నిర్ణయిస్తారు. ఇదికేవలం పైపైలక్షణం పైనేకాక మూలకారణంపైనే పనిచేసే సక్రమమైన చికిత్స. మొట్టమొదటి మోతాదు తగిలేటప్పటికి, గొంతుకలోని గురక, ఊపిరి ఆడకపోవడం మాయమవుతుంది. నీవు నిశ్చలంగా నిద్రిస్తావు; బాగా తిని అరిగించుకుంటావు క్రమంగాపోయిన ఆరోగ్యం కుదుటపడుతుంది. ఈలోగా నీ ఊపిరితిత్తులకు మంచిబలం కలుగును. ఉబ్బసరోగము నిన్ను పూర్తిగా విడిచిపెట్టిపోవును.

3,6,12 డోసుల సీసాలు. రు. 3-6-0, రు. 5-12-0, రు. 10 ల ఖరీదుకు మంచి కెమిస్టులందరివద్ద దొరుకును.

మద్రాసు స్టాకిస్టులు:—
మెసర్సు: అప్పా & కో., చైనాబజారురోడ్డు.
.. శ్రీకృష్ణన్ బ్రదర్సు, తంబుచెట్టివీధి.
.. అమృత రత్నాకర ఫార్మసి, గోవిందప్పనాయక్‌వీధి.

తయారుచేసేవారు:
డాక్టర్ పురోహిత్
ఫార్మసీ,
కొల్హాపూర్.

PUROHIT
SHWAS-HARI

డాక్టర్ పెంచల్స్
చర్మ రంజన్
సమస్త చర్మవ్యాధులకు వుపయోగింపుడు.
చర్మరంజన్ డిపో. నెల్లూరు.

రాళ్లమర్చిన చేతిగడియారాలు

సరియైనగంట. గట్టిమెషీను, చాలకాలం మన్నేది, అందమైనరకం. 15 సం॥ గ్యారంటీ. క్రోమియంకేసు రు.15¾ మేలుది రు 16¾ లు. లేడీసైజు రు.21. మేలుది రు. 23. 14 క్యా. రోల్డుగోల్డు ప్లేటుది రు. 21/-. మేలుది 23/-. రెక్టాంగులరు క్రోమియం 8రాళ్లు రు.27. మేలుది రు29. రోల్డుగోల్డు 8 రాళ్లది. రు 33/-. పెద్దసైజు రు. 39. పోస్టేజి 10 అణాలు. ప్రతిఆర్డరుకు 1 ఫౌంటెన్ పేనా, ఒక మనిపర్సు ఒకసెట్టు ఉచితము. కేటలాగు స్టాకయిపోయింది. Order in English.

Jubilee Watch Co
P. B. 12213. :: Calcutta.

కుష్ఠు, బొల్లి
వగైరా మేహవ్యాధులు. సెగ. సవాయివ్యాధులకు. గ్యారంటీచికిత్స. క్యాటలాగు ఉచితము. టి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో., (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

వైద్యం

స్ఫోటకానికిమందు

—///—

—దివి కొండయ్య బి. ఎ. బి. యల్. గారు యీ విధంగా వ్రాస్తున్నారు—

"మీరు ప్రకటించిన మందును, కందుకూరు తాలూకా ఓలేటివారిపాలెంలో యువజనకాంగ్రెసు కార్యదర్శి, జ్వరం వచ్చినవెంటనే 50 మందికియివ్వగా ఆ 50 మందికి స్ఫోటకం పోయనేలేదు.

ఈమందు వాడనివారికందరికి (జ్వరమువచ్చిన ప్రతివారికి) స్ఫోటకంపోసింది. ఈగ్రామంలో ప్రతివారికి దీనిప్రభావం తెలిసిపోయింది. ఇతరప్రోల్లగూడ దీన్నివాడి స్ఫోటకబాధనుండి తప్పించుకొందురుగాక"

నూజివీడు, చర్మిడివిజనులో, స్ఫోటకం హెచ్చుగానున్నది. అక్కడగూడా యీమందు వాడుతున్నట్లు తెలుస్తున్నది. ఆప్రాంతాల్లో ఏవిధంగా పనిచేసిందిప్పీ గూడా తెలుపకోరుతున్నాను. నూజివీడువారు "ఒకవేళ స్ఫోటకజ్వరంగాకుండా యితర జ్వరమైనా యీమందువాడినందున తప్పులేదాఅని" వ్రాశారు. జ్వరంవచ్చినవెంటనేయీమందుయివ్వవలసియున్నందున ఇతరజ్వరమైతే చెడుపేమోనని సందేహించవచ్చు. ఏజ్వరమైనా యీమందువల్ల యిబ్బందిలేదు. గత 20 సంగలక్రిందట దేశమంతా యిన్‌ఫ్లుయంజా జ్వరమొచ్చినప్పుడు, నెల్లూరుతాలూకా కొరుటూరువారు యీమందునువాడి చాలామందికి ఇన్‌ఫ్లుయంజా నెమ్మది చేశారు కావున ఏజ్వరమైనా యీమందు యిచ్చినందువల్ల యిబ్బందిలేదు.

స్ఫోటకం ప్రారంభించినతర్వాత అరికాళ్లకు గోరింటఆకునూరి దట్టంగా పట్టువేసినయెడల కళ్లల్లో పోయదు.

—రామానాయుడు.

• • •

● పల్లెటూళ్లు ●

(3-వ పేజి కొరవ)

ఆదేపని చేశారు. విమ్మగడ్డ హనుమంతరావుగారు గ్రామ కమ్యూనిస్టు రైతుసంఘాధ్యక్షపదవికి స్వస్తి వాచకమిచ్చారు.

అక్కపల్లి

బర్మా కాందిశీకులసభ డిసెంబర్ 30 తేదీన పాణిగ్రాహిగారి అధ్యక్షతన జరిగింది. వి. టి. నాయుడు, కె. వి. రాజులుగారలు, ఉత్తరపరాలకాంగ్రెసువాది రహమానాజానాగారు సభలో మాట్లాడిరి.

బారువ

స్థానిక హరిజన సంఘానికి తంప పోతయ్యగారిని అధ్యక్షులుగాను, కొత్తపల్లి సర్వయ్యగారిని కార్యదర్శిగాను ఎన్నుకోవడమైనది. సభకు పాణిగ్రాహిగారధ్యక్షతవహించారు. ఉచిత గ్రంథాలయాన్ని నెలకొల్పవలెనని తీర్మానించారు.

యువజన కాంగ్రెస్.

కందుకూరు

దివి కొండయ్యగారి అధ్యక్షతన తాలూకా యువజనప్రతినిధుల సభజరిగి కందుకూరుతాలూకా యువజనకాంగ్రెసును నిర్మించారు. దివి కుమారస్వామి, పిచ్చయ్య, బసవయ్య, రంగరాజగారలు ఫిర్కా సభల కార్యకర్తలు. తాలూకా కాంగ్రెస్ సమావేశకర్త దివి పిచ్చయ్య. త్వరలో తాలూకా యువజన కాంగ్రెస్ మహాసభను జరుపుటకు నిశ్చయించారు.

గండిగుంట

స్వాతంత్ర్యదినంనాడు గ్రామ యువజనకాంగ్రెస్ సభ్యులు రు 86-12-0 బట్టరు అమ్మినారు. మున్నె శివరావుగారి ఆధ్వర్యాన జండా అభివందనం జరిగింది. అందరూ స్వాతంత్ర్యప్రమాణం గైకొన్నారు.

మానవులకు బలము జఠరాగ్నిచేతను, ప్రాణధారణశక్తి రేతస్సువల్లను కలుగును. కావున సర్వప్రయత్నములచేత ఈరెంటిని కాపాడుకొనవలెను.

పిప్పర

గ్రామ కాంగ్రెస్ సమితి, యువజన కాంగ్రెస్ సంఘాలు ఏర్పడినవి. వేగిరెడ్డి సత్యనారాయణగారి అధ్యక్షతానంతరం జరిగిన ఎన్నికలలో సమితికి అల్లూరు రంగరాజుగారిని అధ్యక్షులుగను, యలమర్తి సూర్యనారాయణగారిని కార్యదర్శిగను ఎన్నుకొన్నారు. తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తిగారు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు. కొల్లివర కోటేశ్వరుడు, దండు సీతారామరాజు గారలు సంయుక్త కార్యదర్శులు.

ఏలూరు

లిఖితపత్రిక జ్యోతి సంపాదకులుగా కోటయ్యగారి స్థానే 'జగం'గారిని 28 తేదీన జరిగిన జాతీయ రచనామండలి సభలో ఎన్నుకొనడమైనది. నారాయణదాసు, ఉమ్రలీషాగార్ల మరణములకు సంతాపించారు. విశాఖకరువు నిధి వసూలుకు పూనుకొనవలెనని తీర్మానించారు.

నెల్లూరు డి. ము. కోర్టులో

స్మాలు నె 927/1942

వాది: యెల్లెపెద్ది వెంకటసుబ్రహ్మణ్యం గారి వలన పవరు ఆఫ్ అటర్నిపొందిన ఏజంటు టి. సూర్యప్రకాశశాస్త్రి

ప్రతివాద్లు: 1. నయ్యదు గౌస్సాహెబు యినామి వగైరాలు.

ఈనెంబరు వాది ప్రతివాదులమీద 1349, 1350, 1351 వసలీల తాలూకు ల్యాండు సెస్సు వగైరాలు కలిసి రు 252—12—11 లు రాబట్టుకొనుటకు దావా దాఖలుచేసివున్నారు. సదరు దావా 1 వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం 12—2—45 తేదికి వాయిదా వేయబడియున్నది. వాయిదారోజు పగలు 10 గంటలకు హాజరై ఆక్షేపణవున్న తెలుపుకోవలసినది లేనియెడల అతని పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలుపడమైనది.

నెల్లూరు }
2—2—45 } మొదలి లక్ష్మీనర్సు
వారి ప్లీడరు

కావలి. డి. ము. కోర్టులో

స్మాలు 194/1940

వాది: నేరెళ్ల వెంకటశెట్టి వగైరాలు

ప్రతివాద్లు: 2. పొన్నలూరు సుబ్బరామయ్య

యీనెంబరున వాదులు ప్రతివాదుల స్థిరాస్తిని జప్తిచేయించి యేలంకు కోరివున్నారు యేలం నోటీసు నిమిత్తం 12—2—45 టికి వాయిదా వేయబడివున్నది. గనుక ఆదినం పగలు 10 గంటలకు హాజరు అయి ఆక్షేపణలను తెల్పుకోనియెడల పరోక్షమున తీర్మానించబడును.

కె. ఆదినారాయణయ్య
వాదుల వకీలు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 556/44 & E. A. 60/45

O. S. No. 570/40.

నెల్లూరు పర్మెనెంటుఫండు Ltd., — వాది.

1. పిటపాటి రంగయ్య }
2. గళ్లం అనంతయ్య } ప్రతివాదులు.

యీనెంబరు వారంటు దరఖాస్తు మొత్తమున్నూ, దరిమిల్లా వడ్డిఖర్చులు ప్రతివాదులవల్ల రాబట్టుకొనుటకై ప్రతివాదులు తాలూకు పెన్సులు దాఖలా స్థిరాస్తిని యేలము వేయించవలసినదిగానున్నూ, సదరు యేలంరోజు వాదిగాని, వాదితర్ఫున కెక్రిటరిహోదాలోవున్నవారుగాని అందరితోపాటు పాటలుపెట్టుకొని కొనుగోలు చేసుకొనుటకు పాటపర్మిషను ఉత్తర్వుయివ్వ వలసినదిగానున్నూ, కోరుచూ పిటీషనులు దాఖలు చేసినందుకు ప్రతివాదులకు నోటీసునిమిత్తము తే 21—2—45 టికి వాయిదా వేసియున్నారు. గాన ప్రతివాదులకు యిందువిషయమై ఆక్షేపణవున్నయెడల పైతేదీన పగలు 10 గం.కు హాజరై తెలుపుకోవలసినది, లేనియెడల ప్రతివాదుల పరోక్షమందువిచారించి తీర్మానించబడునని తెలుపడమైనది.

నెల్లూరు, }
5—2—45. } కె. కోదండరామయ్య.
వాది అడ్వొకేటు.

★ నెల్లూరు వినాయకసినిమాలో ★

భీష్మ
Bhishma
Produced at Sobhanachala
STUDIO

గుంటూరు .... రాధాకృష్ణటాకీస్
బెజవాడ .... మారుతి సినిమా

శనివారం 10—2—45

ఉజ్వలచిత్రనీరాజనము!

●

ఆదర్శ భారతవీరుడు, ఆజన్మబ్రహ్మచారి, భారత పితామహుడు భీష్ముని రసమయగాథ.

సాంకేతిక నిపుణుల సహకారమున బ్రహ్మాండముగా తయారుచేయబడిన పౌరాణిక చిత్రము.

బెజవాడ శ్రీనివాసఫిలిమ్సువారి విడుదల

Distributors for Andhra, Orissa, & Bengal

CHAMRIA TALKIE DISTRIBUTORS,

MADRAS BEZWADA SECUNDARABAD GUNTAKAL

త్వరలో! మిగతా ప్రధాన ఆంధ్రకేంద్రములలో!

Printer, Publisher & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S. I.)